జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 45 | హైదరాబాద్, డిసెంబర్ 4 శుక్రవారం 2020 | 8 పేజీలు | వెల : 5.00

# ఓట్ల లెక్కింపుకు సర్వం సిద్ధం

## గ్రేటర్ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తి



హైదరాబాద్,డిసెంబర్ 3, ప్రజాపాలన : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(జీహెచ్ఎంసీ) ఎన్నికల ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తయినట్లు అధికారులు ప్రకటించారు. 150 డివిజన్ల ఓట్ల లెక్కింపు కోసం మొత్తం 30 ప్రాంతాల్లో కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రతి సర్కిల్ పరిధిలో వార్డులను బట్టి 150 హాల్స్, ఒక్కో హాల్ కి 14 టేబుళ్లను ఏర్పాటు చేశారు. ప్రతి టేబుల్‌కు ఒక కౌంటింగ్ సూపర్‌వైజర్, ఇద్దరు అసిస్టెంట్లు ఉండనున్నారు. మొత్తంగా ఓట్ల లెక్కింపునకు 8,152 మంది సిబ్బందిని వినియోగించనున్నారు. బ్యాలెట్ బాక్సు ఓట్ల లెక్కింపు కంటే ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించనున్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో మొత్తం 46.55 శాతం పోలింగ్ నమోదైంది. అభ్యర్థులు ఒక్కో టేబుల్‌కు ఒక ఏజెంట్‌ను నియమించుకునే అవకాశం ఉందని తెలిపింది. అయితే ఏజెంట్లకు రిలీవింగ్ సౌకర్యం లేదని స్పష్టం చేసింది. కౌంటింగ్ హాళ్లలోకి మొబైల్‌ఫోన్లు తీసుకెళ్లడంపై నిషేధం విధించింది. ఏజెంట్లు రిటర్నింగ్ అధికారుల వద్ద పాసులు తీసుకోవాలని ప్రకటించింది. పాసులు లేనివారికి అనుమతి లేదని వెల్లడించింది. అన్ని కౌంటింగ్ హాళ్లలో వీడియోగ్రఫీ, సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపింది. ఎన్నికల పరిశీలకుడి అనుమతి తర్వాత ఫలితాలు ప్రకటిస్తామని, అనుమానిత ఓట్లకు సంబంధించి రిటర్నింగ్ అధికారిదే తుది నిర్ణయమని స్పష్టం చేసింది. ఫలితాలు ప్రకటించడానికి ముందే రీకౌంటింగ్ కోసం రిటర్నింగ్ అధికారికి విజ్ఞప్తి చేయాలని సూచించింది. అభ్యర్థులకు సమానంగా ఓట్లు వస్తే లాటరీ పద్ధతిలో డ్రా తీస్తామని, దానికి అనుగుణంగా తుది ఫలితాలను ప్రకటిస్తామని వెల్లడించింది.డిసెంబర్ 1న జరిగిన ఎన్నికల్లో 149 డివిజన్లలో 34,50,331 మంది అనగా 46.55 శాతం పౌరులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. వీరిలో మహిళా ఓటర్లు 15,90,291 (46.09 శాతం) కాగా, పురుషులు 18,60,040 (53.91 శాతం) ఉన్నారు. అత్యధికంగా రామచంద్రాపురం డివిజన్‌లో 67.71 శాతం పోలింగు నమోదు కాగా... అత్యల్పంగా యూసుఫ్‌గూడ డివిజన్‌లో 32.99 శాతం పోలింగు జరిగింది. సర్కిళ్లవారీగా రామచంద్రాపురం పరిధిలోనే అత్యధికంగా 65.09 శాతం పోలింగ్ జరుగగా.. రెండో స్థానంలో గాజులరామారం (53.65 శాతం), మూడోస్థానంలో చాంద్రాయణగుట్ట (53.07 శాతం) ఉన్నాయి.

# ఈనెల 31న రజనీ పార్టీ

## పార్టీ ప్రకటనపై రజనీకాంత్ అఫీషియల్ స్టేట్‌మెంట్



చెన్నై, డిసెంబర్ 3, ప్రజాపాలన :ఎన్నాళ్ళ నుండో వేచి చూస్తున్న క్షణం రానే వచ్చింది. సూపర్‌స్టార్ రజినీకాంత్ రాజకీయ ప్రవేశంపై సందిగ్ధత తొలగిపోయింది. రజనీకాంత్ పార్టీ పెడతాడా లేదా అనే మీమాంసలో ఉన్న సమయంలో తాను డిసెంబర్ 31న పార్టీ ప్రకటన చేస్తానని, జనవరిలో పార్టీ లాంచింగ్ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. రజనీకాంత్ నిర్ణయంతో తమిళనాట రాజకీయం మరింత వేడెక్కనుందని తెలుస్తుంది.కిడ్నీ మార్పిడి వలన రజనీకాంత్ రాజకీయాలలోకి రాడని, ఇటీవల జోరుగా ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో తలైవా చెన్నైలోని రాఘవేంద్ర కళ్యాణ మండపంలో తన పార్టీ రజనీ మక్కళ్ మంద్రం (ఆర్ఎంఎం) జిల్లా కార్యదర్శులతో సమావేశమై చర్చించారు. అనంతరం పోయెస్ గార్డెన్‌లోని తన నివాసం వెలుపల విలేకరులతో మాట్లాడారు. వాళ్ల (ఆర్ఎంఎం కార్యదర్శులు) అభిప్రాయాలను వాళ్లు చెప్పారని, తన అభిప్రాయాన్ని తాను తెలియజేశానని రజినీ తెలిపారు. 'నా నిర్ణయం ఏదైనా సరే నా వెంటే ఉంటానని వాళ్లు చెప్పారు. నా నిర్ణయాన్ని వీలైనంత త్వరగా వెల్లడిస్తాన'ని చెప్పారు.

## పోలీస్ అధికారులను అభినందించిన హోం మంత్రి



హైదరాబాద్,డిసెంబర్ 3, ప్రజాపాలన : ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా ఉన్న పోలీస్ స్టేషన్లలో అత్యుత్తమమైన 10 పోలీస్ స్టేషన్లను ఎంపిక చేస్తారు. ఆయా పోలీస్ స్టేషన్ల నిర్వహణ, ప్రజాభిప్రాయం వంటి అంశాల ప్రాతిపదికన ఎంపిక చేసిన 10 పోలీస్స్టేషన్లలో తెలంగాణ రాష్ట్రం నుంచి జమ్మికుంట పోలీస్ స్టేషన్ కూడా ఎంపికైంది. కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కు చెందిన జమ్మికుంట పోలీస్ స్టేషన్ ఎంపిక కావడం పట్ల రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమ్మద్ మహమూద్ అలీ హర్షం వ్యక్తం చేశారు.2020 సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన పది పోలీస్స్టేషన్లలో తెలంగాణ రాష్ట్రంలోని పోలీస్ స్టేషన్ ఎంపిక కావడం పై పోలీస్ అధికారులను హోం మంత్రి అభినందించారు. రాష్ట్ర డీజీపీ మహేందర్ రెడ్డి ని, కరీంనగర్ కమిషనర్ కమల్ హాసన్ రెడ్డి ని, జమ్మికుంట పోలీస్ సిబ్బందిని హోంమంత్రి ప్రశంసించారు .కాగా, వరుసగా రెండవసారి కరీం నగర్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్ ఉత్తమ పోలీస్ స్టేషన్ గా నిలిచింది.ఉత్తమ పౌర సేవలు పోలీసింగ్ అమలుకు గాను 2019 సంవత్సరం లో కరీంనగర్ కు చెందిన చొప్పదండి పోలీస్ స్టేషన్ ఉత్తమ పోలీస్ స్టేషన్ ఎంపికైన విషయం విధితమే. వీటిని స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్రంలోని ఇతర పోలీస్ స్టేషన్లో అధికారులు ఉత్తమ పోలీస్ స్టేషన్ లు గా ఎంపిక అయ్యేందుకు కృషి చేయాలని హోంమంత్రి సూచించారు.

## నోముల అంత్యక్రియల్లో పాల్గొన్న కేసీఆర్



నల్గొండ,డిసెంబర్ 3, ప్రజాపాలన : నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య అంత్యక్రియలు గురువారం ఆయన స్వగ్రామమైన నల్లగొండ జిల్లా నకిరేకల్ మండలం పాలెం గ్రామంలో జరిగాయి. అంత్యక్రియల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొని నివాళి అర్పించారు. నోముల భౌతికకాయం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. సీఎం కేసీఆర్‌తో పాటు మంత్రులు మహముద్ అలీ, తలసాని శ్రీనివాస్ యాదవ్, జగదీశ్ రెడ్డి, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, పలువురు టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నివాళులర్పించారు. తమ అభిమాన నాయకుడి అంతిమయాత్రలో పెద్ద ఎత్తున కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

నకిరేకల్ నుంచి పాలెంకు భౌతికకాయం

నార్కట్‌పల్లి కామినేని ఆస్పత్రిలో భద్రపరిచిన నోముల నర్సింహయ్య భౌతికకాయాన్ని గురువారం ఉదయం 7.30 గంటలకు మొదట నకిరేకల్‌కు తరలించారు. అక్కడ ప్రజల సందర్శనార్థం 10.30 గంటల వరకు ఉంచారు. ఆ తర్వాత స్వగ్రామమైన పాలెం తీసుకెళ్లారు. కాగా, అమెరికాలో ఉన్న నోముల కుమార్తె బుధవారం రాత్రి 8 గంటలకు స్వగ్రామానికి చేరుకున్నారు.

## బాలల హక్కులను పరిరక్షించాలి

(వివరాలు 6వ పేజీలో...)

# ఎగ్జిట్ పోల్స్‌లో కారు జోరు

## మళ్లీ టీఆర్ఎస్‌దే గ్రేటర్ పీఠం



హైదరాబాద్,డిసెంబర్ 3, ప్రజాపాలన : గ్రేటర్ పీఠాన్ని పట్నం వాసులు గులాబీ పార్టీకే కట్టబెట్టినట్లు ఎగ్జిట్ పోల్స్ వెల్లడించాయి. మలక్‌పేట్ డివిజన్‌లో రీ పోలింగ్ ముగిసిన అనంతరం ఎగ్జిట్ పోల్స్ వెల్లడి అయ్యాయి. బీజేపీ విద్వేష ప్రచారాన్ని గ్రేటర్ ఓటర్లు తిప్పికొట్టారు.

థర్డ్ విజన్ సర్వే ప్రకారం.. టీఆర్ఎస్ పార్టీకి 95-101 డివిజన్లలో గెలిచే అవకాశం ఉందని వెల్లడించింది. ఎంఐఎం 35-38, బీజేపీ 5-12, కాంగ్రెస్ 0-1 సీట్లు సాధించే అవకాశం ఉంది.

సీపీఎస్ సర్వే ప్రకారం.. టీఆర్ఎస్ కు 82 -96, బీజేపీ 12-20, ఎంఐఎం 32-38, కాంగ్రెస్ 3-5 స్థానాలు గెలుపొందే అవకాశం ఉంది.

ఆరా ఎగ్జిట్ పోల్స్ ప్రకారం.. టీఆర్ఎస్‌కు 78(ం/-7), బీజేపీ 28(ం/-5), మజ్లిస్ పార్టీ 41(ం/-5), కాంగ్రెస్ 3(ం/-3) స్థానాల్లో గెలిచే అవకాశం ఉందని తెలిపింది.

టీఆర్ఎస్ కు 40.08 శాతం(ం/-3%), బీజేపీ 31.21 శాతం(ం/-3%), మజ్లిస్ పార్టీ 13.43 శాతం(ం/-3%), కాంగ్రెస్ 8.58 శాతం(ం/-3%), ఇతరులకు 7.70 శాతం(ం/-3%) ఓట్లు పోలైనట్లు అంచనా వేసింది.

పీపుల్స్ పల్స్ సర్వే ప్రకారం.. టీఆర్ఎస్ 68 -78, బీజేపీ 25-35, ఎంఐఎం 38-42, కాంగ్రెస్ 1-5 స్థానాల్లో గెలిచే అవకాశం ఉందని వెల్లడించింది.

డిసెంబర్ 1న జరిగిన ఎన్నికల్లో 149 డివిజన్లలో 34,50,331 మంది అనగా 46.55 శాతం పౌరులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. వీరిలో మహిళా ఓటర్లు 15,90,291 (46.09 శాతం) కాగా, పురుషులు 18,60,040 (53.91 శాతం) ఉన్నారు. అత్యధికంగా రామచంద్రాపురం డివిజన్‌లో 67.71 శాతం పోలింగు నమోదు కాగా... అత్యల్పంగా యూసుఫ్‌గూడ డివిజన్‌లో 32.99 శాతం పోలింగు జరిగింది. సర్కిళ్లవారీగా రామచంద్రాపురం పరిధిలోనే అత్యధికంగా 65.09 శాతం పోలింగ్ జరుగగా.. రెండో స్థానంలో గాజులరామారం (53.65 శాతం), మూడోస్థానంలో చాంద్రాయణగుట్ట (53.07 శాతం) ఉన్నాయి.

స్నేహ మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
12 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని 32,300 మందిసభ్యులతో 40 కోట్ల టర్నోవర్‌తో ప్రగతి పథంలో దూసుకుపోతున్న సంస్థ
స్నేహాక్లబ్ 20 సంవత్సరములు పూర్తి చేసుకున్న సందర్భంగా
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు కానుకగా
మీ డిపాజిట్ 6 సం॥ కే రెట్టింపు (Double)
డిపాజిట్ మీద 6 సం॥లు కాలపరిమితి తప్పనిసరి
For further details contact
8886699256,7036355522,
9948725373, 8886699235
కార్పొరేట్ ఆఫీస్: 6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004
రిజిస్టర్ నెం. AMC/VSP/DCO/2008/2446 DATED 07-03-2008
మెయిన్ ఆఫీస్: డోర్ నెం.50-61-3,
సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-16

## నెల్లూరి అమృతమ్మకి పొంగులేటి నివాళులు



**పాలేరు నేలకొండపల్లి డిసెంబర్ 3 ప్రజాపాలన :** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం మంద్రాజుపల్లి కొత్తూరు గ్రామంలో మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇటీవల మృతి చెందిన సీనియర్ నాయకులు నెల్లూరి భద్రయ్య మాతృమూర్తి అమృతమ్మ గారి చిత్ర పటానికి పూలమాలల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం నాయకులు కార్యకర్తలు తో కాసేపు ముచ్చటించారు మండలంలోని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు కోటి రెడ్డి అనగాని నరసింహారావు ఎడవల్లి సైదులు గంజికుంట్ల వెంకన్న కొడాలి గోవిందరావు తుమ్మ ఉపేందర్ వైస్ సర్పంచ్ ఎస్.కె హుస్సేన్ బి చాగంటి మధుసూదన రావు మహేష్ గౌడ్ బెల్లంకొండ గోపి కడియాల నరేష్ మందపల్లి రంగారావు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## అమృతమ్మకి నామ కృష్ణయ్య శ్రద్ధాంజలి



**పాలేరు నేలకొండపల్లి డిసెంబర్ 3 ప్రజాపాలన :** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం మంద్రాజుపల్లి కొత్తూరు గ్రామంలో పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు సోదరుడు మధుకాన్ సుగర్స్ ఈడి నామ కృష్ణయ్య ఎండి ఎం శ్రీనివాసరావు ఇటీవల మృతి చెందిన సీనియర్ నాయకులు నెల్లూరి భద్రయ్య మాతృమూర్తి అమృతమ్మ చిత్ర పటానికి పూలమాలల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సమితి అధ్యక్షులు ఎడవల్లి సైదులు గంజికుంట్ల వెంకన్న మంద్రజుపల్లి వైస్ సర్పంచ్ ఎస్ కె హుస్సేన్ బి తుమ్మ ఉపేందర్ చాగంటి మధుసూదన రావు మహేష్ గౌడ్ బెల్లంకొండ గోపి కడియాల నరేష్ మందపల్లి రంగారావు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## మధిర సేవ సమితి ద్వారా ఆర్థిక సహాయం



**మధిర, డిసెంబర్ 3 ప్రజాపాలన :** క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతున్న లిబుద్ధారపు సత్యనారాయణలి కు..మధిర సేవా సమితి లో సహాయం కోసం చేసిన అభ్యర్థనను స్పందించి మిరియాల కాశీ విశ్వేశ్వరావు తనయుడు లారెన్స్ గ్రూప్ డైరెక్టర్ మిరియాల దినేష్ 1000 రూపాయలు మరియు వెంకటరంగా మైక్ అండ్ లైటింగ్ తరపున సింగు వెంకటేశ్వరరావు 1000 రూపాయలు,మరియు జమ్ముల కోటేశ్వరరావు(మెకానిక్) 1000.. ఆర్థిక సహాయాన్ని మధిర సేవా సమితి ఆధ్వర్యంలో బుద్దారపు సత్యనారాయణకు అందచేశారు.

## జడ్పీ సమావేశం వాయిదా

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 03 ( ప్రజాపాలన ) :** కోరం లేక జడ్పీ సమావేశాన్ని వాయిదావేశామని జడ్పీ చైర్ పర్సన్ సునీతారెడ్డి తెలిపారు. గురువారం జడ్పీ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి ఇద్దరు జడ్పిటిసీలు మాత్రమే హాజరవడంతో తప్పని పరిస్థితుల్లో సమావేశాన్ని వాయిదా వేయాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. సమావేశానికి హాజరైన పీఆర్ ఇంజినీర్స్, ఆర్ అండ్ బి అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించామన్నారు.

# ప్రజాప్రతినిధుల తీరుతో అధికారులకు ముచ్చెమటలు

**ఓ అధికారిక కార్యక్రమంలో ప్రోటో కాల్ పాటించని వ్యవహారంలో మధిర మార్కెట్ యార్డ్ సెక్రటరీ సస్పెన్షన్**

**అధికార పార్టీ దుందుడుకు స్వభావం-ప్రతిపక్ష నేత సమయ పాలన పాటించకపోవటంతో వివాదాలు**

**అధికారుల మెడలకు బిగుస్తున్న ఉచ్చు-నేతల తీరు మారాలని నియోజకవర్గ ప్రజల విజ్ఞప్తి**



**మధిర, డిసెంబర్ 3 ప్రజాపాలన :** ఇద్దరు నాయకుల తీరుతో అక్కడ అధికారులకు విధులు కత్తిమీద సాములాగా మారాయి.ఓ వైపు అధికారి పార్టీ జిల్లా పరిషత్ చైర్మన్, మరోవైపు రాష్ట్ర ప్రతిపక్షనేత.దీంతో అధికారక కార్యక్రమాలు చేయాలంటే అధికారులకు తలనొప్పిగా మారింది. ఖమ్మం జిల్లా మధిరలో సిఎల్పీ లీడర్ భట్టివిక్రమార్క, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజులను ప్రోటోకాల్ వ్యవహారంలో సమన్వయం చేయటానికి అధికారులు నానా తంటాలు పడుతున్నారు. కరవమంటే కప్పకు కోపం విడవమంటే పాముకు కోపం అన్న చందంగా అధికారులు ఎవరికి చెప్పాలో తెలియక అధికారులు భయంతో వణికిపోతున్నారు. ఇటీ వల మధిరలో వ్యవసాయ మార్కెట్ కమిటీ, సీసీఐ ఆధ్వర్యంలో పత్తికొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే సిఎల్పీ లీడర్ భట్టివిక్రమార్క, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్రాజును అధికారులు ఆహ్వానించారు. మొదట 10:30 గంటలకు ప్రారంభోత్సవమని సమాచారం ఇచ్చి 30 నిముషాలు ఆలస్యంగా 11 గంటలకు కార్యక్రమం నిర్వహించారు. ఈలోపు మార్కెట్ యార్డుకు ముందుగా చేరుకున్న జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్రాజు సీసీఐ ప్రారంభించి వెళ్లిపోయారు. 15 నిముషాలు ఆలస్యంగా వచ్చిన సిఎల్పీ లీడర్ భట్టివిక్రమార్క అధికారుల తీరుపై మండిపడ్డారు. జరిగిన సంఘటన పై భట్టి మార్కెటింగ్ శాఖ అధికారుల పై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాడు. దీంతో మధిర మార్కెట్ యార్డ్ సెక్రెటరీని సస్పెండ్ చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీచేశారు. మధిర నియోజకవర్గంలో ఏ అధికారిక కార్యక్రమాలు జరిగినా నిబంధనల ప్రకారం స్థానిక ఎమ్మెల్యేని ఆహ్వానించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. అయితే అధికార పార్టీ నాయకుల అత్యుత్సాహంతో కొందరు అధికారులు ఇబ్బందులు పడుతున్నారు. అదేవిదంగా స్థానిక ఎమ్మెల్యే భట్టి విక్రమార్క కూడా అధికారిక కార్యక్రమాలకు సమయపాలన పాటించకపోవటంతో వివాదాలకు దారితీస్తోంది. ఏదిఏమైనా ఇరుపార్టీల నాయకులు, అధికారులు సమన్వయంతో పనిచేసుకుంటూ పోవాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

## ఢిల్లీలో రైతాంగం జోలికొస్తే ఊరుకోం :సీపీఎం



**మధిర, డిసెంబర్ 3 ప్రజాపాలన :** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని కోరుతూ దేశము నలుమూలల నుండి ఢిల్లీకి చేరుకున్న రైతుల పోరాటాన్ని అర్థం చేసుకోవలసిన కేంద్ర ప్రభుత్వం రైతులను లాఠీలు నీటి ఫిరంగులు తో దాడిచేయటం హేయమైన చర్య అని సీపీఎం మండల కార్యదర్శి మందా సైదులు పట్టణ కార్యదర్శి లిశీలం నర్శిహరావులు అన్నారు. ఢిల్లీ నగరంలో రైతులు పై మోడీ సర్కార్ అణచివేత ధోరణికి నిరసనగా లిదేందుకురు వద్ద రాస్తా రోకోలి నిర్వహించారు. ఈ సంధ్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ అవలంభిస్తున్న రైతు వ్యతిరేక చట్టాల వల్ల సమస్య పరిష్కారం కాకపోగా మరింత జటిలం అవుతుంది అని అన్నారు. రైతులపై పోలీసులు బీజేపీ కార్యకర్తలు దాడులు చేస్తున్నారని వెంటనే రైతుల సమస్యలు పరిష్కారం చేయకపోతే సీపీఎం ఆధ్వర్యంలో గ్రామ గ్రామాలలో రైతులు ఉద్యమానికి సిద్ధం అవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మద్దాల ప్రభాకర్ ఓట్ల శేంకర్రావు పడకంటి మురళి వనమా క్రిష్ణ నాయుడు శ్రీరాములు షేక్ ఉద్దండ్ సాహిబ్ అల్లూరి నాగేశ్వరరావు కృష్ణారావు తదితులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక బిల్లుకి వామపక్షాల నిరసన



**పాలేరు నేలకొండపల్లి డిసెంబర్ 3 ప్రజాపాలన :** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం నేలకొండపల్లి పొట్టి శ్రీరాములు సెంటర్లో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు వ్యతిరేక బిల్లులను రద్దు చేయాలని,యల్ ఐ సి ని, రైల్వే ను ప్రైవేటీకరణ చెయడాన్ని, వ్యతిరేకంగా వామపక్ష పార్టీలు సిపిఐ సిపిఐఎం పార్టీ లో ఆద్వర్యంలో రాస్తారోకో నిర్వహించరు. ఈకార్య క్రమములో సిపిఎం మండల కార్యదర్శి గుడవర్తి నాగేశ్వరరావు సిపిఐ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు ఏటుకూరి రామారావు రచ్చా నరసింహారావు దాసరి స్వామినాదం పగిడికత్తుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పశు సంరక్షణే ప్రభుత్వ లక్ష్యం

**వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 03 ( ప్రజాపాలన ) :** పశు సంరక్షణే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ తెలిపారు. గురువారం మున్సిపల్ పరిధిలో గల మద్గుల్ చిట్టెంపల్లి గ్రామానికి చెందిన 7వ వార్డు కౌన్సిలర్ పరిగి సంతోష నర్సిములు, 8వ వార్డు కౌన్సిలర్ కుమ్మర్పల్లి గోపాల్ ముదిరాజ్ ల ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ సమక్షంలో గొర్రెలకు మేకలకు నట్టల మందును ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పశువుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని అన్నారు. సన్నకారు రైతాంగానికి మేకలు గొర్రెల పెంపకం అతి తక్కువ పెట్టుబడితో లాభదాయక వృత్తి అని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని అన్నారు. గత ప్రభు త్వం గొర్రెలు, మేక లకు సంవత్సరంలో రెండు సార్లు మాత్రమే నట్టల నివారణ మందులు పంపిణీ చేయగా తెలంగాణ ప్రభుత్వం మాత్రం ముందస్తు వ్యాధుల నివారణకు గాను మూడు సార్లు మందులను పంపిణీ చేస్తుందన్నారు. మేకలు గొర్రెల పెంపకం దారు లు నట్టల మందును ఉచితంగా పొంది నివారణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్ళపల్లి రమేష్ కుమార్, పిఏసిఎస్ చైర్మన్ ముత్యంరెడ్డి, ఏఎంసి చైర్మన్ విజయ్ కుమార్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ గడ్డమీది పాండు ముదిరాజ్, వికారాబాద్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్టర్ కార్యాలయం100 రిజిస్ట్రేషన్లు



**మధిర, డిసెంబర్ 3 ప్రజాపాలన :** మధిర తాసిల్దార్ మరియు సబ్ రిజిస్టర్ కార్యాలయం100 రిజిస్ట్రేషన్లు పూర్తి అయినవి. ధరణి పోర్టలతో 15 నిమిషాలలో రిజిస్ట్రేషన్ పూర్తిచేసి ఈ పాస్ పుస్తకాలు మంజూరు చేసి, రైతులకు ఇస్తున్న తాసిల్దార్ మరియు జాయింట్ సబ్ రిజిస్టర్ డీ సైదులు. రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నిమిషాల వ్యవధిలో ధరణి పోర్టల్ ద్వారా మా కార్యాలయం సిబ్బంది రిజిస్ట్రేషన్ పూర్తి చేస్తున్నారు.

## జీవాలలో నట్టల నివారణ వారోత్సవాలు



**మధిర, డిసెంబర్ 3 ప్రజాపాలన :** మధిర మండలంలో ఆత్కూరు సిద్దినేని గూడెం చిలుకూరు గ్రామాలలో గొర్రెలు మేకలలో నట్టల నివారణ వారోత్సవాల సందర్భంగా ఈ నెల ఒకటి నుండి 7 వరకు నిర్వహించే నట్టల శిబిరాలను రాష్ట్ర పర్యవేక్షకులు డాక్టర్ బి శ్రీనివాస్ రావు తనిఖీ చేసి సంతృప్తి చెందినారు. ఈ కార్యక్రమాన్ని చిలుకూరు గ్రామంలో నట్ట ల నివారణ శిబిరాన్ని .గ్రామ సర్పంచ్ నిడమానూరు సంధ్య ప్రారంభిం చారు. ఈ శిబిరాలలో లో నట్టల మందు తాగించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసరావు గొర్రె కాపరులను ఉద్దేశించి పెంపకందారులకు పెంపకంలో మెళుకువలు తెలిపారు. చలికాలంలో పిల్లల పెంపకంలో తగు జాగ్రత్తలు తీసుకొని కాపాడుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారులు డాక్టర్ వంశీ ,కృష్ణారెడ్డి ,విఎల్‌వోలు రఫీ అహ్మద్ ,లక్ష్మణ్, లక్ష్మయ్య ,జేవిహెూ కొండలరావు, స్టాఫ్ భాస్కర్, కరిమున్, వెంకటేశ్వర్లు, జాన్ బీ ,సాయి చంద్రకళ ,గోపాల మిత్రులు గోవిందు వలరాజు పాల్గొన్నారు.

## అమృతంకి ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ ఎమ్మెల్యే వెంకటవీరయ్య నివాళులు



**పాలేరు నేలకొండపల్లి డిసెంబర్ 3 ప్రజాపాలన :** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం మంద్రాజుపల్లి కొత్తూరు గ్రామంలో శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మనారాయణ ఇటీవల మృతి చెందిన సీనియర్ జిల్లా నాయకులు నెల్లూరి భద్రయ్య గారి మాతృమూర్తి అమృతమ్మ గారి చిత్ర పటానికి పూలమాలల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం నాయకులు కార్యకర్తలు తో కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మాజీ మార్కెట్ చైర్మన్ శాఖమూరి రమేష్ టిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు సీతరాములు ఎడవల్లి సైదులు గంజికుంట్ల వెంకన్న కొడాలి గోవిందరావు చింతనిప్పు సైదులు నల్లని మల్లికార్జున్ మహేష్ గౌడ్ బెల్లంకొండ గోపి తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## మున్సిపాలిటీలో డ్రైనేజీల ఏర్పాటుకు చైర్ పర్సన్ మొండితోక లత శ్రీకారం



**మధిర, డిసెంబర్ 3 ప్రజాపాలన :** మధిర మున్సిపాలిటీ పరిధిలోని 15 వార్డులో సి పి ఎస్ స్కూల్ వద్ద డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో వర్షాకాలం వరదనీరు రోడ్డుపై నిలబడటంతో ప్రయాణికులకు స్థానికులకు ఇబ్బంది కలుగుతున్న నేపద్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత సుమారు మూడు లక్షల నిధులతో నూతన డ్రైనేజీ ఏర్పాటు కు శ్రీకారం చుట్టారు. ఈరోజు సి పి ఎస్ స్కూల్ వద్ద రోడ్డు పక్కన ఉన్న డబ్బి కొట్టు లను మున్సిపల్ సిబ్బంది తొలగిస్తున్నారు. త్వరలోనే ఈ పనులను శంకుస్థాపన చేసి ప్రారంభించనున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత పేర్కొన్నారు.

## అక్రమంగా నిల్వచేసిన ఇసుక డంపులు స్వాధీనం



**బీరుపూర్, డిసెంబర్ 03 (ప్రజాపాలన):** బీరుపూర్ మండలం కమ్మునూర్ గ్రామ శివారులో అక్రమంగా నిల్వచేసిన 50 ట్రాక్టర్ల లోడుల విలువ చేసే ఇసుక డంపులను బీరుపూర్ తహశీల్దార్ నాగార్జున స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ మనోహర్ రావు సంయుక్తంగా ఇసుక డంపులను సీజ్ చేసి దర్యాప్తు చేస్తున్నారు. అక్రమంగా ఇసుక తరలించిన నిల్వచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| తల్లనారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| డి. వరప్రసాద్ | - | తెల్లాపూర్ | - | 9553999990 |
| గణేష్ | - | బాలాపూర్ | - | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| పి. లక్ష్మీనారాయణ గౌడ్ | - | కొల్చారం | - | 9912532909 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| టి. సురేష్‌చారి | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| అన్వర్ బాషా | - | కుత్బుల్లాపూర్ | - | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | - | కూకట్‌పల్లి | - | 7842672389 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |

# దేశంలోనే అత్యుత్తమ పోలీస్ స్టేషన్‌గా జమ్మికుంట

జమ్మికుంట, డిసెంబర్ 3, ప్రజాపాలన :దేశంలోనే పది అత్యుత్తమ పోలీస్ స్టేషన్లను ఎంపిక చేశారు. ఇందులో జమ్మికుంట పోలీస్ స్టేషన్ కూడా స్థానం దక్కించుకుంది. గతేడాది కూడా ఇదే జిల్లాలో పీఎస్ నిలిచింది.తెలంగాణ పోలీసులు మరో ఘనత సాధించారు. దేశంలోనే అత్యుత్తమ పది పోలీస్ పోలీస్ స్టేషన్లలో ఒకటిగా తెలంగాణ పోలీస్ స్టేషన్ నిలిచింది. కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కు చెందిన జమ్మికుంట పోలీస్ స్టేషన్ అత్యుత్తమ పోలీస్ స్టేషన్‌గా ఎంపిక అయ్యింది. దీనిపై డీజీపీ మహేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. పౌర సేవల విభాగంలో అత్యుత్తమ సేవలందించడం, పోలీస్ స్టేషన్ల మధ్య స్నేహపూర్వక పోటీ తత్వాన్ని కల్పించేందుకు దేశవ్యాప్తంగా పది అత్యుత్తమ పోలీస్ స్టేషన్లను కేంద్ర ప్రభుత్వం ప్రతీ సంవత్సరం ఎంపిక చేస్తుంది. ఈ 2020 సంవత్సరానికి గాను ఎంపిక చేసిన పది ఉత్తమ పోలీస్ స్టేషన్లలో కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని జమ్మికుంట పోలీస్ స్టేషన్ ను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. వరుసగా రెండవసారి కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్ ఉత్తమ పోలీస్ స్టేషన్‌గా నిలవడం పట్ల డీజీపీ మహేందర్ రెడ్డి కరీంనగర్ కమీషనర్ వీ.బీ. కమల హాసన్ రెడ్డి, జమ్మికుంట స్టేషన్ హౌస్ అధికారి తో పాటు ఈ ఘనతను సాధించిన ఇతర పోలీస్ అధికారులను అభినందించారు.జమ్మికుంట పోలీస్ స్టేషన్ కు దక్కిన ఈ




పురస్కారం స్ఫూర్తిగా రాష్ట్రంలోని ఇతర పోలీస్ స్టేషన్లు కూడా ఆదర్శంగా తీసుకొని ఉత్తమ పౌర సేవలు, ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలుకు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపు నిచ్చారు. 2019 సంవత్సరం లో చొప్పదండి పోలీస్ స్టేషన్ 7 వ ఉత్తమ పోలీస్ స్టేషన్ గా నిలిచింది.

# అప్రకటిత నియంతృత్వం- 'ఉపా' చట్టం




ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తాజాగా 'ఉపా' (చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధ చట్టం) కింద మానవ హక్కుల వేదిక నాయకులను, రచయితలను నిర్బంధానికి గురి చేయడం జగన్ ప్రభుత్వపు పెరుగుతున్న నిరంకుశ పోకడలను సూచిస్తోంది. గతంలో జాతీయ స్థాయిలో జరిగే నిరసన సమ్మెల సందర్భంగా ముందస్తు అరెస్టులు పెద్దగా జరిగినట్టు దాఖలాలు లేవు. కాని ఇప్పుడు ముఖ్యమంత్రి ఏ జిల్లాలో, ఏ సందర్భంగా పర్యటించినా అక్కడ వామపక్ష పార్టీల, ప్రజా సంఘాల నేతల ముందస్తు గృహ నిర్బంధం పరిపాటి అయింది. 12 సంవత్సరాల క్రితం జరిగిన వాకపల్లి ఘటనలో బాధితులకు అండగా ఉన్నారని మానవ హక్కుల వేదిక నాయకులు వి.ఎస్.కృష్ణ పైన, 74 సంవత్సరాల రచయిత, న్యాయవాది, ఎ.పి. పౌర హక్కుల నేత టి.శ్రీరామమూర్తి తదితరులపై 'ఉపా' ప్రయోగించడం ప్రజాస్వామ్య వాదులందరూ తీవ్రంగా ఖండించాల్సిన విషయం. ఇప్పటికే బిజెపి పాలిత రాష్ట్రాలలో ఉద్యమకారుల పైన, పాత్రికేయుల పైన, తమను విమర్శించేవారి పైన విచ్చలవిడిగా 'ఉపా' ప్రయోగం జరుగుతోంది. ఆ ప్రభుత్వాల సరసన నిలిచేందుకే జగన్ ప్రభుత్వం తొందర పడుతున్నట్టు కనపడుతోంది. జాతీయ నేర రికార్డుల బ్యూరో సమాచారం ప్రకారం 2019లో 'ఉపా' కింద 1226 కేసులు నమోదయ్యాయి. 2016తో పోల్చితే ఇది 33 శాతం పెరుగుదలను సూచిస్తోంది. దేశద్రోహం కేసులు కూడా ఏకంగా 165 శాతం పెరిగాయి. 2016లో 35 కేసులు నమోదైతే 2019లో 93 నమోదయ్యాయి. దేశంలో సంక్షోభం పెరుగుతున్నకొద్దీ, ప్రజానీకపు సమస్యలు తీవ్రమౌతున్నకొద్దీ వాటిని పరిష్కరించే వైపు అడుగులు పడడం లేదు కాని ప్రశ్నించే వారందరిపైనా నిర్బంధంతో విరుచుకుపడడం పెరుగుతోంది.

ఇంతకీ చట్టవ్యతిరేక కార్యకలాపాలు అంటే ఏమిటి? 'ఉపా' చట్టం ప్రకారం

(అ) ఈ దేశంలోని ఏ భాగమైనా విడిపోవాలని వాదించడం, అటువంటి వాదనను బలపరచడం, అలా విడిపోవాలన్న అంశంపై రెచ్చగొట్టే విధంగా వ్యవహరించడం,

(ఆ) ఏ భూభాగం పైన అయినా మన దేశ సార్వభౌమాధికారాన్ని వ్యతిరేకించడం, లేదా ప్రశ్నించడం, అటువంటి వివాదాలలో ఇతర దేశాల వాదనలను సమర్ధించడం,

(ఇ) దేశ సమగ్రతను విచ్ఛిన్నం చేసే విధంగా వ్యవహరించడం

చట్ట వ్యతిరేక కార్యకలాపాలుగా పరిగణింపబడతాయి.

ఈ వివరణ ప్రకారం చూస్తే హక్కుల నేతలపై, పాత్రికేయులపై 'ఉపా' బనాయించడం అర్ధరహితం కాదా? వాకపల్లిలో స్పెషల్ పోలీసుల అకృత్యాలకు, అత్యాచారాలకు గురైన గిరిజన మహిళలకు అండగా నిలిచి, వారికి చట్టపరంగా ఉన్న హక్కులను తెలియజెప్పి న్యాయ పోరాటంలో వారికి సహకరించడం నేరమా? ఇది మన దేశ సమగ్రతకు భంగకరమైన కార్యకలాపమా? మన సార్వభౌమాధికారాన్ని ప్రశ్నించే చర్యా?

తెలంగాణ బిజెపి ఎం.పి బండి సంజరు తమ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ ఎన్నికలలో గెలిస్తే పాత బస్తీ మీద సర్జికల్ స్ట్రైక్స్ చేపడతామని ప్రకటించారు. శత్రువుల భూభాగం మీద చేసే మెరుపు దాడిని సర్జికల్ స్ట్రైక్ అంటారు. మరి పాత బస్తీని శత్రువుల భూభాగంగా పరిగణించిన బండి సంజరు మీద 'ఉపా' చట్టం ప్రకారం కేసు పెట్టాలి కదా? అనేకమంది హిందూత్వ నేతలు మైనారిటీలపై విద్వేషాన్ని రెచ్చగొట్టే ప్రసంగాలు, ప్రకటనలు చేస్తూనే వున్నారు. మోడీ, అమిత్‌షా లు కూడా ఇందుకు మినహాయింపు కాదు. ఇలా ఈ దేశంలో అంతర్భాగమైన మైనారిటీలపై విద్వేషాన్ని రెచ్చగొట్టి ఘర్షణలకు ప్రేరేపించడం, దాడులకు పురికొల్పడం దేశ సమగ్రతను దెబ్బ తీస్తుంది. మరి ఈ హిందూత్వ శక్తులపై 'ఉపా' కేసులు పెట్టారా? దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవడంలో మన రక్షణ రంగం కీలక పాత్ర కలిగి వుంది. అటువంటి రక్షణ రంగంలో 100 శాతం విదేశీ పెట్టుబడులను అనుమతించడం, మన దేశ రక్షణ వ్యూహాలను సైతం అమెరికాతో పంచుకోవడం, మన సార్వభౌమాధికారాన్ని నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించే ప్రభుత్వ రంగ సంస్థలను విదేశీ బహుళజాతి కంపెనీలకు అమ్మజూపడం- ఇదంతా మన సార్వభౌమాధికారాన్ని దెబ్బ తీయడం లేదా?

సరిహద్దు వివాదాల విషయంలో పొరుగు దేశాలతో మన ప్రభుత్వం తరపున అధికారులు చర్చలు జరుపుతున్నారు. ఆ చర్చలు ఒక కొలిక్కి రావాలంటే ఇచ్చిపుచ్చుకునే వైఖరి అవలంబించాలి. అంటే ఎంతో కొంత భూభాగంపై మన దేశం తన అధికారాన్ని వదులుకోవాల్సి వుంటుంది. అదే విధంగా పొరుగు దేశం కూడా చేయాల్సి వుంటుంది. ఫలానా ప్రాంతంపై అధికారం వదులుకోవాలి అని ప్రతిపాదించడం 'ఉపా' చట్టం ప్రకారం నేరం కాదా అనడిగితే ఈ చట్టం ప్రభుత్వానికి వర్తించదట. అంటే ప్రభుత్వం తన అధికారాన్ని వదులుకోవచ్చు. అదే మాట ఒక పౌరుడు చెప్తే అది చట్ట వ్యతిరేకం అవుతుంది. ఎందుకు అధికారాన్ని వదులుకున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించినా అది కూడా చట్ట వ్యతిరేకమేనట!

1967లో ఈ చట్టాన్ని తెచ్చారు. దానిని పరిశీలించడానికి ఏర్పాటైన పార్లమెంటరీ కమిటీ ముందు అప్పటి అటార్నీ జనరల్ సి.కె. దఫ్తరీ తన వాంగ్మూలం ఇస్తూ "ఎవరైనా ఒక వ్యక్తి ఏదైనా ఒక విషయం మీద నిజాయితీగా తన అభిప్రాయాన్ని వెల్లడించితే దానిని ఈ ప్రతిపాదిత చట్టం పరిధిలో నేరంగా పరిగణించే వీలుంది" అని అన్నారు. ప్రభుత్వం తరపున వాదించే ఒక న్యాయవాది ఇలా భావించారంటే ఈ 'ఉపా' చట్టం అసలు ఉద్దేశం ఏమిటో స్పష్టం అవుతూనే ఉంది.

2004లో ఈ చట్టానికి సవరణ తెచ్చి ఉగ్రవాద చర్యలను కూడా చట్ట వ్యతిరేక కార్యకలాపాల కిందకు తెచ్చారు. 32 సంస్థలను ఉగ్రవాద సంస్థలుగా పేర్కొన్నారు. నిజానికి ఉగ్రవాదాన్ని నిరోధించడానికి చాలా ఇతర చట్టాలు కూడా ఉన్నాయి. అయినా 'ఉపా' పరిధిని విస్తరించారు. 2008లో 'ఉపా' కింద వచ్చే నేరాలను పరిశోధించే పనిని ఎన్ఐఎ కు బదలాయించారు. 2012లో ఆర్థిక నేరాలను నియంత్రించే పేరుతో ఇంకొకసారి 'ఉపా'ను విస్తరించారు.

పోలీసు శాఖ, శాంతి భద్రతలు రాష్ట్ర పరిధి లోని అంశాలు. కాని ఈ ఎన్ఐఎ ద్వారా రాష్ట్రాల వ్యవహారాల్లో కేంద్రం అడ్డగోలుగా తల దూర్చడానికి వీలు కలిగింది. 'ఉపా' కింద ఎటువంటి విచారణా లేకుండా దీర్ఘకాలం నిర్బంధంలో ఉంచవచ్చు. నేరం జరగకుండా నిరోధించడానికే అరెస్టు అనే వాదనతో ప్రివెంటివ్ డిటెన్షన్‌ను ప్రభుత్వం సమర్ధించుకుంటోంది. కాని ప్రివెంటివ్ డిటెన్షన్ విధానం అనాగరికమైన, అప్రజాస్వామికమైన చర్యగా, పౌర హక్కులకు భంగకరంగా భావించి చాలా దేశాలు అటువంటి చట్టాలను ఎప్పుడో రద్దు చేశాయి. కాని మన దేశంలో మాత్రం దానిని రద్దు చేయకపోగా మరింత విస్తరిస్తున్నారు. ముఖ్యంగా మోడీ పాలనలో దీని దుర్వినియోగం తారా స్థాయికి చేరింది.

మన దేశం బ్రిటిష్ పాలకుల పెత్తనం కింద ఉన్నప్పుడు ఆ పాలకులు జారీ చేసిన రౌలత్ చట్టం ఈ 'ఉపా' వంటిదే. జాతీయ స్వాతంత్ర్యం కోసం గొంతెత్తకుండా ప్రజలను అణచివేయడానికి ఆ రౌలత్ చట్టం తెచ్చారు. దానిని, ఆ పాలకులను ప్రజలు ఓడించారు. ఇప్పుడు పాలకులు దేశ స్వాతంత్ర్యానికి చేటు తెచ్చే విధానాలను అనుసరిస్తున్నారు. ఆ విధానాలను ప్రశ్నిస్తున్నవారి మీద 'ఉపా' చట్టం ప్రయోగిస్తున్నారు. దేశ ద్రోహులన్న ముద్ర వేస్తున్నారు. ఆనాడు రౌలత్ చట్టానికి, దానిని తెచ్చిన పాలకులకు ఏ గతి పట్టిందో రానున్న రోజుల్లో ఈ 'ఉపా' చట్టానికి, ఈ పాలకులకు, వారు అనుసరిస్తున్న విధానాలకు కూడా అదే గతి పడుతుంది. నవంబరు 26, 27 తేదీల్లో దేశవ్యాప్తంగా కార్మికులు, రైతులు కోట్లాది మంది తమ నిరసనల ద్వారా తెలియజేస్తున్నది ఈ సత్యమే.

# స్కియాడ్ కు పూర్వ వైభవం వచ్చేనా ?

## - ప్రజా సైన్సు వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ యం.సురేష్ బాబు



అనంతపురం, డిసెంబర్ 3, ప్రజాపాలన :రాయలసీమలో అత్యంత వెనుకబడ్డ అనంతపురం జిల్లాలో ఉపాధి మరియు ఉద్యోగ కల్పనకు ఊతం ఇచ్చేవిధంగా, పోటీ పరీక్షల్లో జిల్లాలోని పేద వెనుకబడిన, యస్ సి , యస్ టి విద్యార్థులు ఉపాధి ఉద్యోగ అవకాశాలు మెరుగు పడ్డానికి శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం అనుబంధంగా ఇరవై ఐదు సంవత్సరాల క్రిందట శ్రీ కృష్ణదేవరాయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అకడమిక్ డెవెలప్మెంట్ ఏర్పాటు చేయడమైనది. జిల్లా పాలనాధికారి కార్యాలయం ప్రక్కనే పక్కా భవనాలు, గ్రంధాలయం, కంప్యూటర్లు, చదువుకోవడానికి అనుకూలంగా స్టడీ సెంటర్లు, పత్రికలు, తరగతి గదులు ఉండేవి. గత ఐదు సంవత్సరాలుగా అధికారుల పాలకుల నిర్లక్ష్యానికి గురై నేడు శిథిలావస్థలో ఉంది. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు వేలకు వేలు ఫీజు సమర్పించుకోలేని పరిస్థితులలో మంచి వసతి, ఉత్తమ శిక్షణ, మరియు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో సలహాలు, శిక్షణ ఇచ్చే వారు. వందలాది మంది స్కియాడ్ లో శిక్షణ కొరకు దరఖాస్తు చేసుకొని గేట్, బ్యాంకింగ్, వి ఆర్ వో, పోలిసు శాఖలో ఉద్యోగాలు సంపాదించారు. చాలామంది దాతలు ఫ్యాన్లు, కంప్యూటర్లు , టేబుల్, డెస్కులు , పుస్తకాలు ర్యాకులు దానం చేశారు. మూడు విశ్వవిద్యాలయాలు ఉండి చదువులకు కేంద్ర బిందువుగా ఉన్న అనంతపురం నగరంలో విద్యార్థుల ఉపాధి అవకాశాలు మెరుగు పడ్డానికి స్కియాడ్ లాంటి శిక్షణ సంస్థలు ఎంతో అవసరం. తక్షణమే స్కియాడ్ ను పునరుద్ధరించి అవసరమైన నిధులు కల్పించి పూర్వ వైభవం వచ్చేటట్లు ఉపకులపతి చర్యలు చేపట్టాలి. కనీసం దాతల ద్వారా నైనా స్టడీ సెంటరు గా ఏర్పాటు చేయాలి. సమాచార పత్రికలు , ఇంటర్నెట్ సదుపాయము కల్పిస్తే విద్యార్థులకు లాభం చేకూరుతుంది. తక్షణమే జిల్లా పాలనాధికారి మరియు ఉపకులపతి చొరవ చూపించాల్సిందిగా ప్రజా సైన్సు వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ముచ్చుకోట సురేష్ బాబు, రాష్ట్ర గెజిటెడ్ యస్ సి యస్ టి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు ఇంజినీర్ వి . రవిశంకర్, గౌతమ్ బుద్ధ డెవలప్మెంట్ సొసైటీ ఉపాధ్యక్షులు నాగేంద్ర ప్రసాద్, కార్యదర్శి వైష్ణవ శ్రీనాధ్ కోరుచున్నారు.

# జీహెచ్‌ఎంసీ ఎన్నికలు : హైకోర్టు కీలక సూచన

హైదరాబాద్ : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ (జీహెచ్‌ఎంసీ) ఎన్నికలకు సంబంధించి తెలంగాణ హైకోర్టు కీలక సూచన చేసింది. ఝాన్సీ బజార్, పురానాపూల్ డివిజన్లలో నిర్వహించే అంశాన్ని పరిశీలించాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి(ఎస్ఈసీ) సూచించింది. ఝాన్సీ బజార్, పురానాపూల్ డివిజన్లలో రీపోలింగ్ నిర్వహించాలని అక్కడి బీజేపీ అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. ఆ రెండు డివిజన్లలో ఎంఐఎం పార్టీ రిగ్గింగ్‌కు పాల్పడిందని బీజేపీ ఆరోపించింది. దీంతో రీపోలింగ్ నిర్వహించే అంశాన్ని పరిశీలించాలని ఎస్ఈసీకి హైకోర్టు సూచించింది. అయితే రేపే ఎన్నికల కౌంటింగ్ ఉండడంతో ఈ అంశం మీద ఎన్నికల సంఘం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో అనేది ఆసక్తికరంగా మారింది.







అంబేడ్కర్ రాజనీతి ఉద్యమం
Ambedkar Rajaneethi Movement (ARM)
www.ambedkarrajaneethi.com

బహుజనుల కోసం డిమాండ్లు

1. మద్యపానాన్ని నిషేధించాలి
2. మహిళలకు అన్నింటా 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి.
3. ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక నియోజకవర్గాలను ఏర్పాటు చేయాలి.
4. న్యాయ వ్యవస్థలో రిజర్వేషన్లు కల్పించాలి.
5. వెనుకబడిన తరగతులకు చట్ట సభల్లో 50 - రిజర్వేషన్ కల్పించాలి.
6. ఎస్సీ లకు మత స్వేచ్ఛ కల్పించాలి.
7. బుద్ధుడు ప్రవచించిన సమతా భావాన్ని సమర్థించేలా చర్యలు చేపట్టాలి.
8. జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని కులాలకు రిజర్వేషన్ కల్పించాలి.
9. రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలి.
10. రిజర్వేషన్ల అంశాన్ని రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చాలి.
11. అందరికి ఉచిత విద్య కల్పించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంను ప్రవేశ పెట్టాలి.
12. ప్రైవేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలి.
ఇప్పటికే ఉన్న ప్రైవేటు విద్యా సంస్థల్ని ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకోవాలి.
13. ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే వైద్యం అందించాలి.
14. ప్రైవేట్ ఆస్పత్రులను రద్దు చేయాలి.
15. పరిశ్రమల్ని జాతీయం చేయాలి. ప్రైవేట్ రంగంలో నడిచే పరిశ్రమల్లో రిజర్వేషన్ కల్పించాలి.
16. ఆధార్ కార్డు ఉన్న ప్రతి పౌరుడికి 2,00,000/- రూపాయలు ఋణం ఇవ్వాలి.
సక్రమ చెల్లింపుపై తరువాత సంవత్సరం రెట్టింపు ఋణం ఇవ్వాలి.
17. భూమిలేని రైతులకు ప్రభుత్వ/దేవాలయ లేదా ఇతరత్రా ఏదైనా 4 ఎకరాల భూమి ఇవ్వాలి.
18. ప్రతీ కుటుంబానికి పక్కా ఇల్లు నిర్మించాలి.
19. వలసలను అరికట్టేందుకు ఎక్కడికి అక్కడే గ్రామీణ ప్రాంతాల్లో సరికొత్త సాంకేతిక వ్యవసాయ, కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేయాలి.
20. వ్యవసాయానికి ప్రాధాన్యం ఇచ్చి సేంద్రియ ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించాలి.
21. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరలను ముందుగానే ప్రకటించాలి.

ఇటువంటి విలువైన అంశాలు ఇంకా ఏవైనా ఉంటే దయచేసి మా దృష్టికి తీసుకురండి.

ఆహ్వానం

అంబేడ్కర్ రాజనీతి ఉద్యమంలో భాగస్వాములుగా చేరేందుకు బహుజనులందరికీ ఆహ్వానం.

జై భీం, జై ఫూలే, జై బహుజన

సెంట్రల్ వర్కింగ్ కమిటీ
అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్

ప్రజాపాలన

సంపాదకీయం

శుక్రవారం 4, డిసెంబరు 2020

# సంస్కరణల వంచనతోనే 'సాగు'సమరం

అభివృద్ధి పేరిట వచ్చిన మార్పులు అంతర్జాతీయ కార్పొరేట్ పెట్టుబడి అవసరాల మేరకు అమలుపరిచిన 'ఆర్థిక సంస్కరణల' పర్యవసానాలే. సంపన్నదేశాల నియంత్రణలోని అంతర్జాతీయ ఆర్థికసంస్థల నిర్దేశిత అభివృద్ధి నమూనాతో విపరీతంగా నష్టపోయిన వారు వ్యవసాయదారులే. మోదీ ప్రభుత్వం తెచ్చిన మూడు కొత్త సాగుచట్టాలు స్థానిక మార్కెట్ల పాత్ర తగ్గించి, మద్దతుధరకు మంగళం పాడనుండడం రైతులను తీవ్ర అసంతృప్తికి గురి చేసింది. అన్నదాతల ఆగ్రహం ఎట్టకేలకు దేశ పాలకులకు చరిత్ర విసురుతున్న సవాల్‌గా పర్యవసించింది. దేశరాజధాని ఢిల్లీ సరిహద్దులలో లక్షల మంది రైతులు పోటెత్తుతున్నారు. వ్యవసాయరంగానికి వ్యతిరేకమైన (పార్లమెంటు వర్షాకాల సమావేశాలలో ఆమోదించిన) మూడు చట్టాలను వెనక్కి తీసుకోవాలనేది వారి డిమాండ్. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం వాటిని ఉపసంహరించుకునేంతవరకు నెలల తరబడి అయినా సరే అక్కడే సమరశీలంగా ఉంటామని ఆ కోపోద్రిక్త కిసాన్‌లు ప్రకటించారు. ఢిల్లీని ముట్టడించిన రైతులు ప్రధానంగా పంజాబ్, హర్యానాలతో బాటు ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్ తదితర ఉత్తరాది రాష్ట్రాలకు చెందినవారు. ఇంకా ఇతర రాష్ట్రాలకు చెందిన రైతులు ఈ ప్రతిఘటనలో పాల్గొనడానికి మార్గమధ్యంలో ఉన్నారనే వార్తలు వెలువడుతున్నాయి. ఈ పోరాటం ఆ మూడు కొత్త సాగు చట్టాలకు వ్యతిరేకంగా అని ప్రకటించినా, రైతులోకంలో గూడుకట్టుకున్న అసంతృప్తి, గత రెండు మూడు దశాబ్దాల సామ్రాజ్యవాద అభివృద్ధి నమూనా వల్ల పెరుగుతూ పరాకాష్ఠకు చేరుకున్న ఫలితమే. అందుకే రైతులు అంత పట్టుదలగా ఉన్నారు. అభివృద్ధి పేరిట వచ్చిన దుర్మార్గపు మార్పులు అంతర్జాతీయ కార్పొరేట్ పెట్టుబడి అవసరాల మేరకు దేశపాలకులు అమలుపరిచిన 'ఆర్థిక సంస్కరణల' పర్యవసానాలే. ఈ మార్పులు 1990 దశకంలో సంక్షేమాన్ని క్రమక్రమంగా తగ్గించాయి. పెట్టుబడి, మార్కెట్ సేవలో రాజ్యం కూరుకుపోతున్న దశలో సమాజం పట్ల, దేశ భవిష్యత్తు పట్ల కన్‌సర్న్ ఉన్నవారు ఈ అభివృద్ధి నమూనా అభిలషణీయం కాదని హెచ్చరిస్తూనే ఉన్నారు. మాలాంటి వాళ్ళం ఆ రోజుల్లో రాసిన వ్యాసాల్లో దీనిని స్పష్టంగా చెబుతూ వచ్చాం. మా విమర్శలను 'సంస్కరణల' ఉత్సాహవంతులు దుయ్యబట్టారు. అయితే ఆ విశ్లేషణలలో అప్పుడే ఇలాంటి సంక్షోభం వస్తుందని ఘంటాపథంగా చెప్పాం, నిక్కచ్చిగా రాశాం. కార్పొరేట్ పెట్టుబడికి 1970లలోనే తమ తమ దేశ సరిహద్దులు దాటవలసిన అవసరం ఏర్పడింది. ఆ కాలంలో అమెరికా తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉండడం వల్ల పెట్టుబడి అంతర్జాతీయ మార్కెట్‌ను వెతకడం ప్రారంభించి 'ప్రపంచీకరణ' అనే ముద్దు పేరును లాభాపేక్షకు తగిలించుకుంది. అసమ అభివృద్ధి ఉన్న అంతర్జాతీయ ఆర్థికవ్యవస్థలో వెనకబడిన లేదా అప్పుడప్పుడే కొంత అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఎన్నటికీ మేలు జరగదు. బలవంతమైన ఆర్థికవ్యవస్థల మాటే చెల్లుతుంది. ప్రపంచబ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్), ప్రపంచ వాణిజ్యసంస్థ(డబ్ల్యూటిఓ)ల పనితీరు ఏ కొంచెం తెలిసినవారికైనా ఈ కఠోర వాస్తవం సులభంగానే అర్థమవుతుంది. ప్రపంచబ్యాంకు ఇచ్చే అప్పులకు చాలా షరతులు ఉంటాయి. ఆ షరతులు అన్నీ అంతర్జాతీయ పెట్టుబడి అవసరాలకు అనుకూలంగా ఉంటాయి. ప్రపంచ వాణిజ్య సంస్థ ఒడంబడికలు అన్నీ భారతదేశం లాంటి అభివృద్ధి చెందుతున్న వ్యవసాయిక దేశాలకు అంతగా ఉపయోగపడవు. ప్రపంచ వాణిజ్యసంస్థ ఒడంబడికలో వ్యవసాయాన్ని చేర్చకూడదని మన దేశంలో ఉద్యమాలు జరిగాయి. ఈ ఒడంబడికలో వ్యవసాయరంగానికి సబ్సిడీలు కాని ఇతర సహాయాలు కాని ఇవ్వకూడదనేది ఒక షరతు. అప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మీద ఈ షరతులను అంగీకరించకూడదని ఒత్తిడి తెచ్చాం. అయితే ప్రతినిధిగా వెళ్ళిన ఆనాటి వాణిజ్యమంత్రి కమల్‌నాథ్ ఆ వాదనను డబ్ల్యుటిఓ ముందు పెట్టనే లేదు. పెట్టకపోగా అమెరికా రైతులకు సబ్సిడీలు ఇవ్వకూడదని వాదించాడు. అదొక గొప్ప వాదన అని ఆయన భావించాడు. వ్యవసాయిక ప్రాధాన్యం కలిగిన దేశం ప్రతినిధి, మొత్తం అమెరికా జనాభాలో కేవలం మూడు శాతంగా మాత్రమే రైతులు ఉండే దేశంతో ఎందుకు పోల్చాలి? కనుక అదొక హాస్యాస్పదమైన వాదన అని మాలాంటి వాళ్ళం అప్పుడే రాశాం. ప్రపంచ వాణిజ్యసంస్థ షరతుల ప్రకారమే విద్య, వైద్యం, ఇన్సూరెన్స్, బ్యాంకింగ్, టెలికమ్యూనికేషన్ లాంటి అన్ని రంగాలలోకి కార్పొరేట్ పెట్టుబడి ప్రవేశించిన పర్యవసానాన్ని ఇప్పుడు చూస్తున్నాం. అప్పుడే వీటిని వ్యతిరేకించవలసిన కార్మిక సంఘాలు ఇపుడు మేల్కొని మొన్న సమ్మె చేసాయి. యాదృచ్ఛికమైనా రైతులు, కార్మిక సంఘాలు ఒకే సమయంలో ప్రతిఘటించడం ఆహ్వానించవలసిన మార్పే. ఈ పెట్టుబడి దేశంలో ఉండే ఖనిజవనరులను ఇక్కడే ఉపయోగించి ఉత్పత్తి చేయడానికి బదులు తమ దేశాలకు తరలించుకుపోవడం పెద్ద ప్రమాదం. ఈ సహజ వనరుల మధ్య జీవిస్తున్న ఆదివాసీలు వనరుల తరలింపునకు వ్యతిరేకంగా వలసపాలన కాలం నుంచే ప్రతిఘటిస్తూ ఉన్నారు. ఆ ప్రాంతాలలో నేటికీ కొనసాగుతున్న నిర్బంధాన్ని రోజూ వార్తాపత్రికల్లో చూస్తూనే ఉన్నాం. ఆ వనరుల మీద ఆదివాసీలకు హక్కు ఉంది అని వాళ్ల పక్షం నిలబడ్డ అందరినీ దేశ వ్యతిరేకులు అని ముద్ర వేసి, ప్రచారం చేసి ఉపా లాంటి దుర్మార్గ చట్టాన్ని ప్రయోగిస్తున్నారు. చాలా మంది ప్రజాస్వామ్యవాదుల అరెస్టు దీనికి మంచి ఉదాహరణ. పాశ్చాత్య సంపన్న దేశాల నియంత్రణలోని అంతర్జాతీయ ఆర్థికసంస్థల నిర్దేశిత అభివృద్ధి నమూనాతో విపరీతంగా నష్టపోయిన వర్గాలలో వ్యవసాయదారులు ముందు వరసలో ఉన్నారు. క్రమంగా పెరిగిన సంపద కార్పొరేట్‌ల లాభాలలో జమ కావడం వల్ల ఇవ్వాళ ప్రపంచంలో పదిమంది అతి సంపన్నుల జాబితాలో భారతదేశం నుంచి నలుగురు ఉన్నారు. ఇంత పేద దేశంలో అంత అతి సంపన్నులు ఎక్కడి నుంచి పుట్టుకొచ్చారో అతి సులభంగానే అర్థం చేసుకోవచ్చు. ఎంత ధనికరైతు అయినా ఏవో కాంట్రాక్టులు, వ్యాపారాలు చేస్తే తప్ప సంపన్నుడు కావడానికి ఈ వ్యవస్థలో వీలే లేదు. కోటీశ్వరులైన ధనికరైతులు ఎక్కడా కనిపించరు. ఇక పేద రైతాంగం పరిస్థితి గురించి రాయడమే బాధాకరం. దాదాపు మూడులక్షల మంది రైతుల ఆత్మహత్యలే మనకు కొట్టొచ్చే సాక్ష్యం. ఎన్నికల రాజకీయాల వల్ల రైతులకు ఏదో సహాయం చేస్తే తప్ప గెలవడం కష్టమని తెలిసిన పార్టీలు రైతులకు కొంత రుణ సదుపాయాన్ని కల్పిస్తున్నాయి. ఇంకా ఎరువులు, పురుగు మందులపైన, విద్యుత్ లాంటి సౌకర్యాల మీద సబ్సిడీలు ఇస్తున్నాయి. పండిన పంటకు మద్దతుధర లాంటివి ఇవ్వక తప్పడం లేదు. దీంతో ఈ సబ్సిడీలు ఆర్థిక అభివృద్ధికి ఆటంకమని, ఆరోగ్యకరమైన పోటీకి అడ్డంకి అని మన 'అభివృద్ధి కాంక్షిత కార్పొరేట్ ఆర్థికవేత్తలు' వాదిస్తున్నారు. వాటిని రద్దు చేయాలనే ఒత్తిడిని ప్రభుత్వాలపై పెంచుతూ వస్తున్నారు. అంతర్జాతీయ కార్పొరేట్ పెట్టుబడి ఎలాగూ ఇలాంటి వాదనలను బలపరచడానికి సంసిద్ధంగా ఉంటుంది. సంక్షేమంలో రాజ్యం పాత్ర కొంచెం ఉండడం వల్ల, ఆ మాత్రం సంక్షేమాన్ని కూడా సహించని కార్పొరేట్‌లు అవినీతి పెరుగుతున్నదనే వాదనను చాలా బలంగా ముందుకు తీసుకొచ్చారు. అన్నా హజారే లాంటి అమాయకుడిని ముందుకు తోశారు. ఈ అభివృద్ధి నమూనాకు దాదాపు 'అంకిత' భావంతో పని చేసిన మన్‌మోహన్ సింగ్, చిదంబరం నాయకత్వం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీని దోషిగా నిలబెట్టారు. ఈరోజు కార్పొరేట్‌లు కాంగ్రెస్ వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. ఆ పార్టీ వారు అంతర్జాతీయ పెట్టుబడికి, కార్పొరేట్‌కి ఎంత సేవ చేయాలో అంత సేవ చేశారు. వాళ్ళ అవతారం దాదాపు ముగిసినట్లే. దశాబ్దకాలం కొనసాగిన ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ విచ్చలవిడి అధికారాలు ఉపయోగించిన చిదంబరం ఎన్నికలలో ఒక్క ఓటు కూడా సంపాదించలేరు. ఇక 'సంస్కరణలను' ఇంకా ముందుకు తీసుకుపోయే శక్తి కాంగ్రెస్ పార్టీకి లేదని, భారతీయ జనతాపార్టీని పెంచి పోషించారు. ఆ పార్టీ భావజాలపరంగా పెట్టుబడిదారీ వ్యవస్థకు సంపూర్ణ మద్దతుదారు. ఆ పార్టీకి, పార్టీ బయట పనిచేసే విస్తృత శ్రేణులున్నాయి. కష్టపడి పనిచేసే కార్యకర్తలున్నారు. ప్రచారంలో దానితో పోటీ పడగల వారెవ్వరు లేరు. ప్రపంచీకరణను, కార్పొరేట్ పెట్టుబడిని కాపాడి ముందుకు తీసుకపోగలదని ఆ పార్టీని పెద్దఎత్తున గెలిపించారు. భారతీయ జనతాపార్టీ ప్రభుత్వం 'ఆర్థిక సంస్కరణలను' ఎంత వేగంగా, తీవ్రంగా, కఠినంగా, నిర్దాక్షిణ్యంగా అమలు చేయగలదో గత ఆరు సంవత్సరాలుగా మనమందరం చూస్తూనే ఉన్నాం. ప్రభుత్వరంగ సంస్థలను అమ్మివేయడం, సహజ వనరులను ప్రైవేటీకరించడం, విద్య, వైద్యాన్ని మార్కెట్‌శక్తులకు అప్పగించడం బాహాటంగానే అందరికి అర్థమయ్యేలాగే చేస్తున్నారు. సేవల రంగాన్ని ప్రైవేటీకరించడం వల్ల విపరీతంగా నష్టపోయింది వ్యవసాయదారులే. ఉదాహరణకు రైతు తన పిల్లలను చదివించాలంటే భరించలేని ఫీజులుబీ కుటుంబసభ్యుల ఆరోగ్యం దెబ్బతింటే కొన్ని ఎకరాల భూమిని అమ్ముకుంటే తప్ప గత్యంతరం లేని పరిస్థితి. ఈ సంక్షోభ సమయంలో రైతులను దెబ్బతీసే మూడు కొత్త చట్టాలు వచ్చాయి. సబ్సిడీల రద్దు, వ్యవసాయరంగ కార్పొరేటీకరణ, విద్యుత్ సబ్సిడీ రద్దు, స్థానిక మార్కెట్ల పాత్ర తగ్గించడం, మద్దతుధర ప్రస్తావనే లేకపోవడం రైతులను తీవ్ర అసంతృప్తికి, ఆగ్రహానికి గురి చేసింది. గత మూడు దశాబ్దాలుగా సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న రైతుల ఆగ్రహం కట్టలు తెంచుకొని బయటకు వచ్చింది. ఈ సంక్షోభాన్ని పరిష్కరించడంలో కేంద్రప్రభుత్వం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నది. సంస్కరణలను ఏ ప్రతిబంధకం లేకుండా అమలు చేయగలరన్న కార్పొరేట్ విశ్వాసాన్ని కోల్పోకుండా ఆ మూడు కొత్త చట్టాలను వెనక్కి తీసుకోవడం సాధ్యం కాదు. ఒక కోణంలో అభివృద్ధి నమూనా దిశనే మార్చవలసి ఉంటుంది. ఆ దిశను మార్చే శక్తి ఇప్పటి రాజకీయవ్యవస్థకు ఉందా అన్నది పాలకులకు చరిత్ర విసిరిన లేదా విసురుతున్న సవాలు.

# ఫలితం ఏదైనా, పాఠం నేర్పి తీరుతుంది!

కారణాలేవో నిర్దిష్టంగా చెప్పలేము కానీ, తెలంగాణ ప్రజలలో రాష్ట్ర ప్రభుత్వం మీద విముఖత పెరిగింది. అట్లాగని, అది మొత్తంగా నిరాకరించేంత పెద్దస్థాయిది కాకపోవచ్చు. కానీ, ఈ ప్రభుత్వానికి ఒక సందేశం వెళ్లాలి, ఒక దెబ్బ తగలాలి, తెలిసిరావాలి– అన్న పద్ధతిలో ప్రజలు ఆలోచిస్తున్నట్టు కనిపించింది. అట్లా అనిపించినప్పుడు, ఏదైనా ప్రత్యామ్నాయం కనిపిస్తే అటు ఆసక్తి కలగడం సహజమే కదా? బిజెపి ప్రవేశంతో హైదరాబాద్‌లో అశాంతి ప్రబలుతుంది అన్న అధికారపక్షం ఆరోపణకు అనుగుణంగానే బిజెపి కూడా అవాంఛనీయ, ద్వేష, నేరపూరిత వ్యాఖ్యలతో ఉద్రిక్తతకు కారణమయింది. నిజానికి, ఒక సాధారణ పార్టీ లాగా, అభివృద్ధి రాహిత్యం గురించో, అప్రజాస్వామిక పాలన గురించో మాత్రమే ప్రచారం చేపట్టి ఉంటే, ప్రజలు బిజెపిని సీరియస్‌గా తీసుకునేవారేమో?

ఇవాళ సాయంత్రం ఎగ్జిట్ పోల్సు రేపు ఫలితాలు పెట్టుకుని, ఊహలు చేయడం అనవసరం. ఖచ్చితంగా చెప్పగలిగేది ఏమిటంటే, బిజెపికి ఎంతో కొంత సంతోషం, టిఆర్ఎస్‌కు ఎంతో కొంత విచారం తప్పవు.

నూటికి నలభై ఆరయితే డబ్బాలో పడ్డాయి. ఎవరికెన్ని అన్నది తేలాలి. శుక్రవారం తేలుతుందనుకోండి, తేడా ఏమిటి?

ప్రచారం జోరు, ప్రసంగాల హోరు చూసి, బ్యాలట్ బాక్సులు పొంగిపొర్లుతాయని అనుకున్నారు. ఓటింగు శాతానికి ఏదో ఒక పార్టీ కుదుళ్లు కదిలిపోతాయని ఆశ పెట్టుకున్నారు. ఓటరు దేవుళ్లు ఎప్పటిలాగానే ఎక్కువగా ఓట్ ఫ్రమ్ హోమే ఇష్టపడ్డారు. మౌనమే వారి భాష. దాన్ని అర్థం చేసుకోలేక, వారికి బాధ్యత లేదని, వివేకం లేదని, గోడకుర్చీ వేయించాలని, వారికి రేషన్ కట్ చేయాలని, హక్కులన్నీ రద్దు చేయాలని పెద్దమనుషులంతా నోటికి వచ్చినట్టు మాటలు అనేశారు. ఎక్స్ అఫీషియో సీట్లను కూడా లెక్కవేసి, టిఆర్ఎస్‌కు సగం మెజారిటీ సిద్ధంగా ఉన్నట్టు వ్యాఖ్యాతలు రాశారు. హైదరాబాద్ మహానగరపాలికాసంస్థలో ఎవరికి మెజారిటీ వస్తుంది, ఎవరు మేయర్ అవుతారు అన్నది ఈ ఎన్నికల సారాంశం కానేకాదు. బరిలోకి దిగకముందే గెలిచేసిన పార్టీ బిజెపి. పోయిన జిహెచ్ఎంసిలో నాలుగంటే నాలుగు సీట్లు గెలుచుకున్న ఆ పార్టీ ఈ సారి ఎంత కాదన్నా 8 సీట్లు గెలుచుకుంటుందా, అంటే వందశాతం వృద్ధి. 96 చోట్ల గెలిచిన తెలంగాణ రాష్ట్ర సమితి ఒక్క పదిసీట్లన్నా దిగిపోకపోతుందా, అంటే పతనం కొనసాగుతున్నట్టే కదా! ఈ రెండూ కనీస అవకాశాలు. బిజెపికి ఆ పార్టీ వాళ్లే లోలోపల చెప్పుకుంటున్నట్టు పాతికా ముప్ఫై రావచ్చు, లేదా, మనకు తెలియని ప్రభంజనమేదో నలభైఆరు శాతం ఓట్లలోనే సుడులు తిరిగి 80 సీట్లు కూడా గెలవవచ్చు. టిఆర్ఎస్ కనిష్ఠానికీ పడిపోవచ్చు. ఎవరూ పట్టించుకోకుండా ఉన్న కాంగ్రెస్ ఓ పదీఇరవై స్థానాలతో కొత్త ఆశలు పొందవచ్చు. మేయర్ బిజెపికి వస్తే గిస్తే, టిఆర్ఎస్ నుంచి బిజెపికి ప్రవాహం మొదలుకావచ్చు, ఆపైన ప్రభుత్వమే పడిపోవచ్చు. లేదంటే కాదంటే, టిఆర్ఎస్‌కే మునుపటి సీట్లే వస్తే, దుబ్బాక దెబ్బకు కట్టు కట్టుకోవచ్చు. పాలనలో లోటులేదని దబాయించవచ్చు. ఇవాళ సాయంత్రం ఎగ్జిట్ పోల్సు రేపు ఫలితాలు పెట్టుకుని, ఈ ఊహలన్నీ చేయడం అనవసరం. ఖచ్చితంగా చెప్పగలిగేది ఏమిటంటే, బిజెపికి ఎంతో కొంత సంతోషం, టిఆర్ఎస్‌కు ఎంతో కొంత విచారం తప్పవు. మరి, కల్వకుంట్ల చంద్రశేఖరరావు విచారపడతారా? సాంకేతికంగా గెలుపు దక్కితే, అంతా సజావుగా ఉంది లెమ్మని సమాధానపడతారా? లేక, తప్పెక్కడ జరిగిందో తరచి చూసుకుంటారా? కాక, తనకు తగినన్ని ఓట్లు వేయని ఓటర్ల మీద కోపించి అజ్ఞాతంలోకి వెడతారా? ఓటమి ఎదురయిన సందర్భాలలో గతంలో ఆయన వ్యవహరించిన తీరు కొందరికయినా గుర్తుండి ఉంటుంది. పార్టీ శ్రేణులే వెళ్లి ఆయనను బుజ్జగించి, క్రియాశీలతలోకి తెచ్చిన ఉదంతాలున్నాయి. కెసిఆర్ విశిష్టమైన ప్రజానాయకుడు. ఆయనలో అనేక అద్భుతమైన, ప్రత్యేకమైన లక్షణాలున్నాయి. కెసిఆర్‌లోని వృత్తి రాజకీయవాది అవలక్షణాలను ఎవరైనా ప్రస్తావిస్తే, జయశంకర్ ఆయనలోని సామర్థ్యాన్ని, వాగ్ధాటిని, అంతకుమించి, ఉద్యమంతో స్థిరంగా కొనసాగడాన్ని సమాధానంగా చెప్పేవారు. ఆ ఉద్యమంతో కానీ, ఉద్యమశ్రేణులతో కానీ, అధికారంలోకి వచ్చాక ప్రజలతో కానీ కెసిఆర్‌కు ఉండే సంబంధం విచిత్రమైనది. ఆయన ఉద్యమాన్ని నడిపించడం కాక, ఉద్యమమే ఆయనను నడిపించింది. అనేక సందర్భాలలో, ఆయన నిశ్శబ్దంగా ఉండిపోయేవారు. అప్పుడు ఉద్యమమే ఆయన పక్షాన సందడి చేసేది. ఒక్కోసారి ఆయన పరిస్థితులు పెట్టిన పరీక్షకు తట్టుకోలేకపోయేవారు, ఉద్యమమే ఆయనను నిలబెట్టింది. తనని కాపాడుకోవడం ఉద్యమం విధి అని ఆయన అనుకునేవారు. అధికారంలోకి వచ్చాక కూడా, తన ప్రభుత్వాన్ని రక్షిస్తూ ఉండడం ప్రజల కర్తవ్యం అని ఆయన అనుకుంటూ వస్తున్నారేమో అనిపిస్తుంది. తనకు తోచిన, తాను కనిపెట్టిన సంక్షేమాలేవో ప్రజలకు ఆయన అందిస్తాడు. అవేమీ చిన్నగా ఉండవు. ఆయన చేయి పెద్దదే. వాటిని మహాప్రసాదంగా అంగీకరించి ఊరుకోక, అవి లేవు, ఇవి లేవు, అవి కావాలి, ఇవి కావాలి అంటే ఆయనకు కోపం వస్తుంది. ఆయన మాట్లాడతారు, ప్రజలు వినాలి. ఆయన దృష్టిలో సమానమైన పని విభజన అది. అట్లా కాక, ప్రజలు తాము కూడా మాట్లాడదామని చూస్తే ఆయన సహించరు. ప్రజలే కాదు, పార్టీలోని ప్రభుత్వంలోని ఆయన సహచరులు అందరూ కేవలం అనుచరులే, లేదంటే శ్రోతలు, ప్రేక్షకులే. అందువల్ల, నిర్ణయాలు పై నుంచి కిందికి ప్రసారం అవుతుంటాయి. అవసరాలు, ఆకాంక్షలు, కింది నుంచి పైకి వినపడవు. అందువల్లే అనేక సమస్యలు. దుబ్బాకలో పరాజయానికి, జిహెచ్ఎంసిలో రేపు ఎదురయ్యే ఏ ఫలితమైనా సరే దానికీ మూలం ఆలకింపు లేని పాలన. టిఆర్ఎస్ ప్రభుత్వం ఒకానొక రాజకీయ పార్టీ ప్రభుత్వం కాదు. ఒక ఉద్యమానికి నాయకత్వం వహించి, ఆ ఉద్యమం ఫలించగా ఏర్పడిన రాష్ట్రంలో అధికారానికి వచ్చిన ప్రభుత్వం. అందువల్ల, ప్రజలకు చాలా ఆశలుంటాయి. అతి చిన్న సమూహానికీ, అతి పెద్ద జనవర్గానికీ కూడా ప్రత్యేకమైన ఆకాంక్షలు ఉంటాయి. అంతే కాదు, అభివృద్ధి ఎట్లా జరపాలో ఆలోచనలూ ఉంటాయి. నైతికమయిన గీటురాళ్లూ, విలువల తూకపురాళ్లూ నిత్యం పహారా కాస్తుంటాయి. ప్రజల నుంచి సమస్య వచ్చినప్పుడల్లా ఉద్యమ ఉద్వేగాలను ఆసరా చేసుకోవడం, అవసరం తీరిపోగానే ఫక్తు రాజకీయ పార్టీ అనుకోవడం, అధికారపార్టీకి అలవాటు అయిపోయింది. 2018అసెంబ్లీ ఎన్నికల సమయంలో, ప్రజలలో ప్రభుత్వ వ్యతిరేకత గణనీయంగానే గూడుకట్టుకుని ఉన్నది. మహాకూటమిలో తెలుగుదేశం ఉనికి, కెసిఆర్‌కు ఆయుధమైంది. రాష్ట్రాన్ని రక్షించుకోవడం మీ చేతిలోనే ఉన్నది అంటూ ప్రజలకు హెచ్చరిక జారీ చేశారు. ఓటర్లలో అప్పుడొక సదసత్సంశయం. ఆ ఊగిసలాటలో తీవ్ర వ్యతిరేకులు సైతం అనుకూలురుగా మారిపోయారు. ఇప్పుడు జిహెచ్ఎంసి ఎన్నికల సమయంలో కూడా ప్రభుత్వ వ్యతిరేకులలోని బిజెపియేతర శ్రేణుల వారిని తనవైపు తిప్పుకోవడానికి హైదరాబాద్‌ను రక్షించుకోవడమనే పిలుపు కెసిఆర్ జారీచేశారు. అదొక రకమైన నైతికమయిన ఒత్తిడి. కానీ, ప్రభుత్వానికి వ్యతిరేకత వ్యక్తం కాకుండా ప్రజలు ఎంతకాలం కాపలా కాస్తారు? ప్రభుత్వాన్ని రక్షించుకోవడం ప్రజల బాధ్యత అనే భారం ఎంతకాలం? తమ ప్రజాస్వామికత ద్వారా, ప్రగతిశీలత ద్వారా, తన ప్రజాఅభివృద్ధి దృక్పథం ద్వారా ప్రభుత్వం తనను తాను రక్షించుకునే ప్రయత్నం ఎందుకు చేయదు? విషాదం ఏమిటంటే, ఈ సారి ఎన్నికల ప్రచారంలో కెసిఆర్ కానీ, టిఆర్ఎస్ కానీ తమను తాము తక్కువ ప్రమాదకారులుగా ప్రచారం చేసుకున్నారు తప్ప, అధిక అభివృద్ధి వాదులుగా ధ్వనించలేదు. బిజెపి గెలిస్తే హైదరాబాద్‌లో మత ఉద్రిక్తతల వాతావరణం ఏర్పడుతుంది కాబట్టి, శాంతియుత జీవనం చెదిరిపోతుంది కాబట్టి, మా మీద ఏమన్నా ఫిర్యాదులున్నా సరే, సహించి, మా కంటె పెద్ద ప్రమాదాన్ని నివారించండి– అని ప్రచారం చేయడంలో బలహీనత అర్థం కావడం లేదా? మా మీద వ్యతిరేకతను పక్కన బెట్టి, మమ్మల్ని గట్టెక్కించే భారం మీదే – అని ప్రజలను అర్థించడం కంటె, ప్రజలు స్వచ్ఛందంగా తమనే ఎంచుకునేట్టు ప్రవర్తనను మలచుకోవచ్చును కదా? కారణాలేవో నిర్దిష్టంగా చెప్పలేము కానీ, తెలంగాణ ప్రజలలో రాష్ట్ర ప్రభుత్వం మీద విముఖత పెరిగింది. అట్లాగని, అది మొత్తంగా నిరాకరించేంత పెద్దస్థాయిది కాకపోవచ్చు. కానీ, ఈ ప్రభుత్వానికి ఒక సందేశం వెళ్లాలి, ఒక దెబ్బ తగలాలి, తెలిసిరావాలి– అన్న పద్ధతిలో ప్రజలు ఆలోచిస్తున్నట్టు కనిపించింది. అట్లా అనిపించినప్పుడు, ఏదైనా ప్రత్యామ్నాయం కనిపిస్తే అటు ఆసక్తి కలగడం సహజమే కదా? బిజెపి ప్రవేశంతో హైదరాబాద్‌లో అశాంతి ప్రబలుతుంది అన్న అధికారపక్షం ఆరోపణకు అనుగుణంగానే బిజెపి కూడా అవాంఛనీయ, ద్వేష, నేరపూరిత వ్యాఖ్యలతో ఉద్రిక్తతకు కారణమయింది. నిజానికి, ఒక సాధారణ పార్టీ లాగా, అభివృద్ధి రాహిత్యం గురించో, అప్రజాస్వామిక పాలన గురించో మాత్రమే ప్రచారం చేపట్టి ఉంటే, ప్రజలు బిజెపిని




సీరియస్‌గా తీసుకునేవారేమో?

సాంకేతికంగా అధికారపక్షం చేతికే జిహెచ్ఎంసి వచ్చి, ఎవరో ఒకరిని ఉత్సవవిగ్రహంలా మేయర్ స్థానంలో కూర్చోబెట్టి, ఏ పాఠమూ నేర్చుకోకుండా వెనుకటి తీరునే పాలన కొనసాగిస్తే, ప్రభుత్వం గ్రాఫ్ వేగంగా పతనం అవుతుంది. ఇంకా నోముల నర్సింహయ్య అంత్యక్రియలు కూడా జరగకముందే, నాగార్జున సాగర్ ఉపఎన్నిక గురించి చర్చలు మొదలయ్యాయి. మళ్లీ అదొక పరీక్ష. ఎల్ బి స్టేడియం ప్రసంగంలోనే స్వరంలో భయం తప్ప బలం వినిపించలేదు. ఇప్పటికయినా చెప్పడం తగ్గించి, వినడం మొదలుపెట్టాలి. మొదట తమ మంత్రివర్గ సహచరులతో మాట్లాడడం మొదలుపెట్టాలి. తక్కువ ప్రమాదకారులం అన్నదాన్ని బిరుదుగా ధరించకుండా, సానుకూల విశేషణాలను సాధించుకునే ప్రయత్నం చేయాలి. పార్టీలోనూ, బయటా, ప్రభుత్వంలోనూ, సమాజంలోనూ మరోమాట అనడానికి, వినబడడానికి వీలులేని కట్టడి వాతావరణంలో, మరేదో బూచిని చూపిస్తే మాత్రం ప్రజలు ఎంతకాలం మభ్యపడతారు?

## బడంగ్పేట్ మాజీ వైస్ చైర్మన్ నరసింహా రెడ్డికి

# బహిరంగంగా క్షమాపణ చెప్పాలి

### దేవ భాస్కర్ రెడ్డి



**బాలాపూర్ : ప్రజాపాలన న్యూస్ :** జిహెచ్ఎంసి ఎన్నికలు జరిగిన గత రెండు రోజుల క్రితం దాడి జరిగిన రామకృష్ణాపురం డివిజన్ లోని అంశంపై బడంగ్ పేట కార్పొరేషన్ మునిసిపల్ మేయర్ భర్త చిగిరింత నరసింహారెడ్డి బాలాపూర్ గ్రామంలో ఉన్న నివాసానికి వచ్చి టిఆర్ఎస్ పార్టీ ఆర్.కె.పురం డివిజన్ అభ్యర్థి భర్త అరవింద శర్మ , టిఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంలో ఆర్.కె.పురం డివిజన్ టిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.... ఆర్కె పురం లో ఉన్న మన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆఫీస్కు పోయి తిరిగి వస్తున్న దారిలో నరసింహారెడ్డి ఇక్కడ ఓటింగ్ సరళి వ రి శీ లి ద్దా మ ను కు న్న సమయంలోనే కాంగ్రెస్ పార్టీ నాయకుడు అసభ్య పదజాలంతో బూతులు తిడుతూ దాడికి పాల్పడ్డాడు దేపా భాస్కర్ రెడ్డి పైన అదేవిధంగా దీరజ్ రెడ్డి మరో పదిమంది పై వెంటనే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆగ్రహంతో హెచ్చరించారు. మహేశ్వరం నియోజకవర్గం టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి బేర బాలకిషన్ (బాలన్న ).. నియోజకవర్గం టిఆర్ఎస్ నాయకులు. సరూర్నగర్ డివిజన్ ప్రెసిడెంట్ ఆకుల అరవింద్ కుమార్.నియోజకవర్గం యూత్ ప్రెసిడెంట్ .లోకసాని కొండలరెడ్డి, హైదరాబాద్ మార్కెట్ మాజీ ఛైర్మన్ బోయిని మహేందర్ యాదవ్. మాజీ కౌన్సిలర్ ధర్పల్లి అశోక్. రైజ్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శి పారుపల్లి దయాకర్ రెడ్డి లు డిమాడ్ చేశారు.. ఈ జిహెచ్ఎంసి ఎన్నికలలోనీ ముఖ్యంగా ఆర్.కె.పురం డివిజన్లో ఎన్నికల్లో ఓడిపోతామని ఈర్ష్యతో. సహనం కోల్పోయి ప్రవర్తిస్తే తీవ్ర ప్రయినామాలుంటాయాని ముఖ కంఠం తో ఖబర్దార్ అని చెప్పారు. మేము ఒక్క చిటికెస్తే వేలమంది మా కార్యకర్తలు దేనికైనా సిద్ధంగా ఉంటారని హెచ్చరించారు.. దేప భాస్కర్ రెడ్డి. దీరజ్ రెడ్డి లు బేషరుతుగా బడంగ్పేట్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ రెడ్డి గారికి క్షమాపణలు చెప్పాల ని డిమాండ్ చేశారు. ఖబర్దార్ దేప భాస్కర్ రెడ్డి దీరాజ్ రెడ్డి అని టిఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్.కె.పురం, సరూర్ నగర్ డివిజన్ టిఆర్ఎస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ నుండి రుణాలు మంజూరు చేయాలి



**ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (ప్రజాపాలన):** ఎస్సీ కార్పొరేషన్ నుండి వచ్చే రుణాల కోసం 2018,19 కి సంబంధించి దరఖాస్తులు చేసుకున్న నిరుద్యోగులకు రుణాలను వెంటనే మంజూరు చేయాలని గురువారం డి ఆర్ వో కదం సురేష్ కు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గోడిసెల కార్తీక్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ లు రుణాలకు సంబంధించిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం కార్పొరేషన్ ద్వారా రుణాలను మంజూరు చేస్తుందని, కానీ 2018, 19 కి దరఖాస్తులు చేసుకున్న వారికి ఇప్పటి వరకు రుణాలు మంజూరు కాలేదన్నారు. దీనితో లబ్ధిదారులను ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రాష్ట్రవ్యాప్తంగా కొన్ని జిల్లాల్లో మంజూరు అయ్యాయని, జిల్లాకు రూ 4 కోట్లు మంజూరు కావాల్సి ఉందన్నారు. ఇప్పటివరకు మంజూరు కాలేదన్నారు. ఇప్పటికైనా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలను మంజూరు చేసి నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని డి ఆర్ ను కోరారు. వినతి అందజేసిన వారిలో ఆనంద్ రావు, శ్యామ్ రావు లు తదితరులు ఉన్నారు.

## ఘనంగా శ్రీకాంతాచారి 11వ వర్ధంతి

### ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ



**ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (ప్రజాపాలన):** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన శ్రీకాంతా చారి 11వర్ధంతి ని గురువారం జిల్లా కేంద్రంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంతాచారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ఆశాల కోసం అమరుడైన శ్రీకాంతా చారి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం నుండి ఇలాంటి గౌరవం దక్కకపోవడం బాధాకరమన్నారు. జిల్లా కేంద్రంలో శ్రీకాంతాచారి కి గుర్తుగా ప్రభుత్వం విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు తూమోజు సురేష్ చారి, నల్లగొండ శ్రీరాములు చారి, బట్టు పెల్లి అశోక్ చారి(ఎల్ఐసి) శ్రీరామోజు భాస్కరాచారి, శ్రీరామోజు సింహాద్రి చారి, గద్దెలపెల్లి వెంకటయ్య చారి, ప్రవీణ్ చారి, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మూగజీవాలకు నట్టల మందుల పంపిణీ



**వలిగొండ, ప్రజాపాలన :** ముగజీవాలకు సీజనల్ వ్యాధులు సోకకుండా నట్టల నివారణ మందులు వేయించుకోవాలని పశువైద్యాధికారి డాక్టర్ రాంమోహన్ రెడ్డి అన్నారు.గురువారం మండలంలోని మల్లెపల్లి,గురునాద్ పల్లి,చిత్తాపురం,కంచనపల్లి,టేకులసోమారం గ్రామాలలో గొర్రెలకు,మేకలకు మందులు పంపిణీ చేసి వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరు జీవాలకు సీజనల్ వ్యాధులు సోకకుండా ముందస్తుగా మందులు వేయించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు,గొర్రెలకాపరులు,పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం చేయూత

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (ప్రజాపాలన):** దివ్యాంగులకు ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలతోపాటు వారు అభివృద్ధి పథంలో పయ నించే దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. రాహుల్ రాజ్ గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగుల స్ఫూర్తి గీతం సీడీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన దివ్యాంగుల అందరికీ సదరన్ కేంద్రలు ఏర్పాటు చేసి వారికి సర్టిఫికెట్ ఇవ్వడంతో పాటు అర్హులైన అందరికీ పెన్షన్లు అందిస్తున్నామని అన్నారు. "వైకల్యం అనేది శరీరానికే కానీ మనసుకు కాదు" పట్టుదల ధైర్యం ఉంటే దేనినైనా సాధించవచ్చన్నారు. చదువులలో కూడా రాణించే విధంగా అధికారులు వారిని ప్రోత్సహించాలని తెలిపారు. అనంతరం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగుల తో కలిసి శిశు సంక్షేమ శాఖ అధికారి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు, డి ఆర్ ఓ కదం సురేష్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి సావిత్రి, తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు బుర్స పోచయ్య, జానపద కళకారుల రాష్ట్ర కార్యదర్శి హనుమాన్లు, కరుణాకర్, అనిల్, రవిశంకర్, జ్యోతి, కొండయ్య, దివ్యాంగులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు 50 కోట్ల 500 నిధులు

### జడ్పీ చైర్ పర్సన్ సునీతారెడ్డి




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 3 (ప్రజా పాలన) :** జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశము జెడ్పీ కార్యాలయంలో జడ్పి అధ్యక్షతన నిర్వహించామని జడ్పీ చైర్పర్సన్ సునీత మహేందర్ రెడ్డి తెలిపారు. కోరం లేనందున గంటసేపు వాయిదా వేయడం జరిగిందని అన్నారు. రానందున సమావేశం రద్దు పరచడం జరిగిందని పేర్కొన్నారు. తదుపరి సమావేశం వివరాలు తెలియజేస్తామని ఈ సందర్భంగా సూచించారు. అనంతరం ఇంజనీరింగ్ శాఖల అధికారులతో జిల్లాలో జడ్పీ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత సంవత్సరంన్నర కాలంలో 50 కోట్ల 500 రూపాయలతో వివిధ పనుల కు మంజూరు చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా రోడ్ల నిర్మాణ పనులు, అంగన్వాడీ డ్వాక్రా భవన నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు.
పదిహేనవ ఆర్థిక నిధుల కింద తాగునీరు మరుగు దొడ్లు వంటి పనులను చేపట్టడం జరిగిందన్నారు. మహబూబ్ నగర్ జిల్లా నుండి 3.90 కోట్ల రూపాయలు జనరల్ ఫండ్ కింద కేటాయించడం జరిగిందన్నారు. ఇట్టి నిధులతో కోడంగల్ బొమ్మరాసు పేట దౌల్తాబాద్ మండలాలలో అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేయనున్నట్లు తెలియజేశారు. జడ్పీ నిధులతో కేరళ వద్ద అస్తవ్యస్తంగా ఉన్న రోడ్డును బాగు చేయాలని ఆర్ అండ్‌బి అధికారులకు సూచించారు. చేసిన పనులకు క్వాలిటీ కంట్రోల్ రిపోర్ట్ సమర్పించకుంటే బిల్లులు చెల్లించబడవని సూచించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ ఉష డి ఆర్ డి ఓ కృష్ణన్ పిఆర్ఈఈ శ్రీనివాస్ రెడ్డి ఆర్ డబ్ల్యూఎస్ ఈఈ బాబు శ్రీనివాస్ ఇంజనీరింగ్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రంఅందజేత



**వలిగొండ ప్రజాపాలన :** మండలంలోని వెంకటాపురం గ్రామ పరిధిలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఘాట్ రోడ్డు నుండి వెంకటాపురం మెయిన్ రోడ్డు వరకు నూతన సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని, వలిగొండ నుండి దేవాలయ ఘాట్ రోడ్డు వరకు గుంతలమయమైన రోడ్డును వెంటనే మరమ్మత్తు చేపట్టాలని భువనగిరి శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డికి ఆయన కార్యాలయంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బెల్లి చంద్రశేఖర్ యాదవ్, వెంకటాపురం మాజీ సర్పంచ్ కొత్త వెంకటేశం, మాసంపల్లి క్రిష్ణ,రామనర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

## అభాగ్యులకు అన్నదానం



**బాలాపూర్ : ప్రజాపాలన న్యూస్ :** బాలాపూర్ మండలం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్గుల్ గ్రామంలో ఉన్న అభాగ్యుల ఆశ్రమానికి వచ్చి జన్మదిన వేడుకలు జరుపుకున్న పన్నాల శ్రీకాంత్ రెడ్డి. ఈ సందర్భంగా వ్యవస్థాపకుడు గట్టు గిరి మాట్లాడుతూ..... వేడుకలను జరుపుకుంటున టువంటి పన్నాల వసుమతి-కృష్ణారెడ్డి దంపతుల కుమారుడు పన్నాల శ్రీకాంత్ రెడ్డి గారికి మాతృదేవోభవ అనాధ ఆశ్రమం తరుపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఈ శుభసందర్భంగా సంతోషకరమైన వేడుకలను నలుగురికి పంచాలనే సంకల్పంతో వారి కుటుంబసభ్యులు మాతృదేవోభవ అనాధ ఆశ్రమంలోని ఆశ్రమవాసుల మధ్యన పుట్టినరోజు వేడుకలను జరిపించారు.అనంతరం మానసిక వికలాంగులందరికి విశేషఅన్నదనా కార్యక్రమన్ని జరిపించారు. పన్నాల శ్రీకాంత్ రెడ్డి మున్ముందు ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని,ఆభగవంతున్ని ఆశీస్సులతో జీవితం, నిత్యం, ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని,మీసహాయ, సహకరలను ఆశ్రమనికి భవిష్యత్తులో కూడ కొనసాగించాలని మాతృదేవోభవ అనాధ ఆశ్రమం తరుపున మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. అభాగ్యులకు సహాయ, సహాకరములు అందించిన మీకు, మీకుటుంబసభ్యులకు ఆ సర్వాంతర్యామి ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని కోరుకుంటున్నాము అన్నారు. పట్నాల శ్రీకాంత్ రెడ్డి వికలాంగుల మానసిక అభాగ్యుల మధ్య జరుపుకుంటున్న నాకు మనసు ఆనందంతో పులకరించిందినీ కుటుంబ సభ్యులతో సహాయ పడుతున్నందుకు అనాధ ఆశ్రమం వ్యవస్థాపకుడు గట్టు గిరి కి వారి బృందానికి సంతృప్తితో కృతజ్ఞతాభివందనములు తెలియజేశారు.

## రాష్ట్ర సాధన కోసం ఆత్మార్పణ చేసుకున్న శ్రీకాంత్ చారి

### బివిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట రాములు



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 3 (ప్రజా పాలన) :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాన్ని ఆత్మార్పణ చేసుకున్న శ్రీకాంతచారి పదకొండవ బలిదాన దినాన్ని బలహీనవర్గాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించామని బివిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ రాములు గురువారం ఒక ప్రకారంటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు ఎందరో ఆత్మార్పణ చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి జీవిత త్యాగఫలమే నేడు తెలంగాణ రాష్ట్రంగా సిద్ధించింది అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్యాట శంకర్, స్థానిక కౌన్సిలర్ జైదుపల్లి మురళి, రాష్ట్ర సలహాదారుడు వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి అమరేశ్వర్, వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజ్, అసెంబ్లీ కన్వీనర్ బందయ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ చారి ఆశయ సాధన కోసం సంఘం పనిచేస్తుందని నాయకులు పేర్కొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి చెట్టుకు ఉరి



**బాలాపూర్ : ప్రజాపాలన న్యూస్ :** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్నపూర్ణ నగర్ కాలనీ గుర్తు తెలియని వ్యక్తి 30 నుంచి 35 సంవత్సరాల లోపు ఉన్న వ్యక్తి చెట్టుకు ఉరేసుకున్నారు. మీర్పేట్ పోలీస్ కథనం ప్రకారం గుర్తు తెలియని వ్యక్తి ఎవరైనా గుర్తు పడితే.. మీర్ పేట్ పోలీస్ స్టేషన్ ను సంప్రదించగలరు బాడీని పోస్టుమా ర్టం ఉస్మానియా హాస్పిటల్ పంపించి నారు. మీర్పేట్ పోలీసులు విచారిస్తు న్నారు.

## వైద్య సిబ్బందికి అవగాహన సదస్సు



**వలిగొండ ప్రజాపాలన :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోగురువారం జిల్లా అదికారి డాక్టర్ శివురి ప్రశాంత్ ఆసుపత్రిలో రికార్డులు పరిశీలించి వైద్యసిబ్బందికి,ఆరోగ్య కార్యకర్తలకు,ఆశా కార్య కర్తలకు ఆషాపోర్టల్,వ్యాసెక్టామి ఆపరేషన్ల,ఫ్యామిలి ప్లానింగ్ ల గిరించి అవగాహన కల్పించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుమన్ కల్యాణ్, డాక్టర్ సుమలత,డాక్టర్ సంతోష్ రెడ్డి,సిబ్బంది ఎ సంతోష్ కుమార్, అనురాధ, ప్రీథమ్,ఎ ఎన్ ఏం లు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కులను పరిరక్షించాలి

## రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ సభ్యులు అరికెల దేవయ్య



**ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (ప్రజా పాలన) :** బాలల సంక్షేమం కోసం అన్ని శాఖలు సమన్వాయంతో ముందుకు వెళ్లాలని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు అరికెల దేవయ్య అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తో కలిసి వివిధ శాఖల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బాలల హక్కుల కమిషన్ 2019 లో ఏర్పాటు చేయడం జరిగిందని, పిల్లల సంక్షేమం కోసం విద్యా,, వైద్య, ఆరోగ్యం, కోసం క్షేత్రస్థాయిలో ఆయా శాఖలు బాలల హక్కుల కోసం తీసుకున్న చర్యలపై సమీక్షించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందిస్తూనే బాలల సంక్షేమం అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. విద్యతో పాటు వైద్యం బాలల సంక్షేమ తో పాటు వారికి అందించే పౌష్టిక అహార సేవలు మహిళల వెంకీ మా అభివృద్ధి శాఖ ద్వారా గిరిజన ప్రాంతాలలో మెరుగైన సేవలు అందించారని అన్నారు. పిల్లలకు సేవా చేయడం మన వంతు బాధ్యతగా తీసుకోవాలని, శాఖలు ఆ దిశగా కృషి చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ బాల కార్మికులు లేకుండా జిల్లాలో పూర్తిగా అన్ని శాఖల సమన్వాయంతో చేయాలని విద్యా, వైద్య, పరంగా బాలల హక్కులను రక్షించాలని భవిష్యత్తులో అధికారులదే బాధ్యత అని సంక్షేమం వైద్య విద్యా రంగాలలో వారిని మరింత ముందుకు తీసుకువెళ్లే ఈ విధంగా చర్యలు చేపట్టాలని, కోవిడ్-19 సెకండ్ వెన్ రాకుండా వృద్ధులు, పిల్లలకు, తగిన జాగ్రత్తల తో పాటు వారిని రక్షించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని బాలల హక్కుల రక్షణకు వివిధ శాఖలు మరింత బాధ్యత యుతంగా పని చేయాలని అన్నారు. జిల్లా విద్యా శాఖ, వైద్య, ఆరోగ్యం, సాంఘిక సంక్షేమం, వెనుకబడిన తరగతుల సంక్షేమం, బాలల పరిరక్షణ విభా గం, మహిళా శిశు సంక్షేమంశాఖల వారీగా బాలల సంక్షేమం స్థితి గతుల పై సమీక్ష నిర్వహించి పలు సూచనలు సలహాలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు, మహిళా శిశు సం క్షేమ శాఖ అధికారి సావిత్రి, జిల్లా వైద్యాధికారి కొమరం, బాలు, సం బంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.కె.పురం డివిజన్లో నరసింహా రెడ్డి పై దాడికి బిజెపి అభ్యర్థి కి ఎలాంటి సంబంధం లేదు



**బాలాపూర్ : ప్రజాపాలన న్యూస్ :** గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో గత రెండు రోజుల క్రితం జరిగిన ఆర్.కె.పురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ దేప భాస్కర్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మాజీ వైస్ చైర్మన్ నరసింహారెడ్డి పైన దాడికి యత్నించిన వారిని ఖండిస్తున్నాము. బిజెపి పార్టీ వాళ్లకు ఎలాంటి సంబంధం లేదని విలేకర్ల సమావేశంలో చెప్పారు. ఎందుకు అంటే 20వ డివిజన్లు బిజెపి అభ్యర్థి రాధా దీరిజ్ రెడ్డి నరసింహారెడ్డిని ప్రశ్నించారు. ఎవరు.... ఎందుకు వచ్చారు.... బడంగ్పేట్ మేయర్ భర్త అని చెప్పిన వెంబడే మీ హోదాలో ఉన్న వాళ్ళు ఇక్కడికి వచ్చి పోలింగ్ సమయంలో ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నారని అన్నారు. మీ ఏరియాలో మీరు పోటీలో ఉండగా మేము వస్తే మీకు ఎలా ఉంటుంది అని అడిగారు. మీ కేసీఆర్, కేటీఆర్, మంత్రి గార్లు ఇలాగా నేర్పరా అని ప్రశ్నించారు... అంతేగాని దాడికి ఎలాంటి సంబంధం లేదని అన్నారు. వెంబడే నరసింహారెడ్డి అక్కడ వివరణ చెప్పుకొని వెళ్ళిపో వచ్చు.... నిన్న విలేకరుల సమావేశం టిఆర్ఎస్ పార్టీ వాళ్లు పెట్టి అఖిలపక్ష పార్టీలనీ పేపర్లో ప్రచురించారు. బిజెపి పార్టీ హింసకు... దాడులకు... పాటు పడుతుందన్నారు అలాంటి ఉద్దేశాలు ఎప్పటికీ పార్టీ ఉద్దేశాలు లేవని ప్రతి ఒక్కరు కలిసిమెలిసి అన్నదమ్ముల ఉండే మనస్తత్వం, ఇప్పటివరకు బడుగు బలహీన మైనార్టీ ఎస్సీ ఎస్టీలు సమానత్వం మా పార్టీలో ఉందని చెరుకుపల్లి వెంకట్ రెడ్డి అన్నారు. నరసింహ రెడ్డి పై జరిగిన దాడికి మేమందరం ఖండిస్తున్నాము.... వ్యతిరేకిస్తున్నాం... ప్రశ్నిస్తున్నాం... టిఆర్ఎస్ పార్టీ నాయకుని పై దాడి చేసింది కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి కానీ నిన్న సమావేశంలో కాంగ్రెస్ పార్టీ, టిఆర్ఎస్ పార్టీ తో కలిసి సమావేశం చేశారు. మాకు చెప్పి ఉంటే మేము కూడా వచ్చేవాళ్ళం అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుని దిష్టి బొమ్మ పెట్టి తగలబెడతారో.. ఏ విధంగా దాడికి ప్రతి దాడి చేస్తారో.. మేము ప్రతిదీ మహేశ్వరం నియోజకవర్గం లో ఏ పార్టీ వారైనా మనందరం సమానం అని అన్నారు. దాడి... చేయడం ముమ్మాటికీ తప్పు అని ఖండిస్తున్నాం. ఆర్.కె.పురం డివిజన్ బిజెపి అభ్యర్థి రాధా దీరిజ్ రెడ్డికి బడంగ్పేట్ మేయర్ భర్త నరసింహా రెడ్డి గారి పై దాడి జరిగినటువంటి సంచలనలో ఏలాంటి సంబంధం లేదని అంటున్నారు. ఈ సమావేశంలో బడంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి కార్పొరేటర్ నిమ్మల శ్రీకాంత్ గౌడ్, సహకార బ్యాంక్ డైరెక్టర్ సుదర్శన్ రెడ్డి, బిజెపి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 6న బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించుకోవాలి

### ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మూల్ నివాసి మాల



**మెట్‌పల్లి, డిసెంబర్ 3 (ప్రజాపాల న) :** మెట్‌పల్లి డివిజన్ లో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద రైతు క్షేమం, అంబేద్కర్ వర్ధంతి చర్చనకై ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన జాతీయ ఉపాధ్యక్షుడు మూల్ నివాసి మాల గారు మాట్లాడుతూ భారత రాజ్యాం గం రైతుల శ్రేయస్సు కోరేదిగా ఉంది. అంబేద్కర్ తన మూడు పరిశో ధనలు / థిసిస్ లు వ్యవసాయ రం గంపై చేశారు. వ్యవసాయ ప్రధాన దేశంలో కూలీలకు – రైతులకు తేడా ఉండకుండా సమాన భూపం పిణి జరగాలని కోరి కుల్ ఆందో ళన అంటే కులీ– రైతుల భూపోరా టం మూడు సంవత్సరాల పాటు మహారాష్ట్ర కొంకన్ ప్రాంతాల్లో నిర్వహించారు. రాజ్యాంగంలో భూచట్టాలు చేశారు. వాటిని పాలక పార్టీలు సరిగా అమల్లో పెట్టకనే నేడు ఉత్తరభారతంలో – దేశమంతా ఉద్యమాలు వచ్చాయి. ఇప్పటికైనా ప్రభుత్వాలు తమ తీరును మార్చుకుని అన్నదాతల పక్షాన న్యాయ నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం డివిజన్ అధ్యక్షుడు మేకల తుకారం మాట్లాడుతూ అంబేద్కర్ వర్ధంతిని డిసెంబర్ 6 న భారత రాజ్యాంగ పరిరక్షణ దినంగా ఊరు ఊరు వాడ వాడలో జరుపుకోవాలని జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్ర రమేష్, మామిడి రాజు, బడే బాల గంగాధర్, చిట్యాల నవకాంత్, బియంపి నాయకులు దయ్య రఘు వీర్ ,తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు సోమిడి మహేందర్, నేరెళ్ల మహేష్, నాయకులు గోరు మంతుల సురేందర్, కడకుంట్ల కాశీరాం, శేఖర్, కళాశాల విద్యార్థినిలు నందిని, సౌమ్య, దేవికా లు పాల్గొన్నారు.

## వ్యవసాయ వ్యతిరేక బిల్లును రద్దు చేయాలని ధర్నా



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్, ప్రజాపాలన :** నేడు బూర్గంపహాడ్ మండల కేంద్రం లో వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వ్యవసాయ బిల్లుల ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సి. పి. ఐ మండల కార్యదర్శి ఆలవాల సీతారామరెడ్డి సహాయ కార్యదర్శి పేరాల శ్రీను వ్యవసాయ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి బయ్యారాము సి.పి. ఐ ( యం ఎల్) పార్టీ జిల్లా పార్టీ కార్గదర్శి వర్గ సభ్యులు ముద్దా బిక్షం పాల్గొని మాట్లాడారు. బిజేపి ప్రభుత్వం ఇటీవల తెచ్చిన వ్యవసాయ బిల్లులు రైతులకు నష్టం కలిగించే విధంగా ఉన్నాయని ఇంతకు ముందే ఉన్న ఈ మధ్య దళారీ వ్యవస్థ కు చట్ట బద్ధత కల్పించేవిధంగా ఉందని వాపోయారు. రైతులు వ్యవసాయ కార్మికులు పేదల మెడలకు ఉరితాడుగా మారనున్న వ్యవసాయ చట్టాలను వ్యతిరేకించాలని కోరారు. కార్పొరేట్ వ్యవసాయ రంగం లోకి రాకుండా నియంత్రణ చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు రైతులు చేస్తున్న ఆందోళనకు మద్దతు తెలిపారు. బిజెపి ప్రభుత్వ దిష్టిబొమ్మను అంబేద్కర్ సెంటర్లో దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో లో వివిధ ప్రజాసంఘాల సభ్యులు సెనగ పుల్లయ్య ,సతీష్, గోవింద్ లక్ష్మక్క ,తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ కోసం కదిలిన అఖిలపక్షం



### కార్యాచరణ ప్రణాళిక సిద్ధం

### ముందస్తుగా అధికారులు, ప్రజాప్రతినిధులకు వినతులు

### పట్టించుకోకుంటే తక్షణమే రిలే దీక్షలు

### అప్పా జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు ఆరు లైన్ల రోడ్డు వెంటనే వేయాలని డిమాండ్

**చేవెళ్ల (ప్రజాపాలన) :** ప్రమాద బరితంగా మారిన హైదరాబాద్ – బీజాపూర్ జాతీయ రహదారి నీ వెంటనే ఆరులైన్ల రోడ్డుగా మార్చాలని డిమాండ్ చేస్తూ గురువారం చేవెళ్లలో అఖిలపక్ష నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాలు సమావేశమయ్యారు. హైదరాబాద్– బీజాపూర్ జాతీయ రహదారి విస్తరణ పై చర్చిం చారు. రోడ్డు విస్తరణ సమస్య పరి ష్కారం కోసం హడహక్ కమిటిని వేశారు. అనంతరం కార్యాచరణ రూపొందించారు. ముందస్తుగా ఆర్ డి ఓ, జిల్లా కలెక్టర్, ఎంపీ ఎమ్మెల్యే, జిల్లా మంత్రి కి వినతి పత్రం సమర్పించాలని నిర్ణయించారు. 7 రోజుల్లో రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించ కుంటే.. వెంటనే రిలే దీక్షలు చేపట్టేందుకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. పాలకులు పట్టించుకోకుంటే ఉద్యమం మరింత తీవ్రతరం చేసేందుకు నిర్ణయించారు. ఈ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తీర్మానించి పిలుపునిచ్చారు. హైదరాబాద్ బిజాపూర్ జాతీయ రహదారి పనులు ఎందుకు నిలిచిపోయాయనే అంశంపై చర్చించారు. ఆరు లైన్ల రోడ్డును నాలుగు లైన్ల రోడ్డుగా ప్రతిపాదించడం పై అఖిలపక్షం మండిపడింది. మొయి నాబాద్ నుంచి చేవెళ్ల వయా మన్నెగూడ వరకు రోడ్డు ప్రమాద భరితంగా తయారై ఎంతోమంది ప్రాణాలను బలి తీసుకుంటుందని ఆవేదన వ్యక్తంచేశారు. మొయినాబాద్ నుంచి చేవెళ్ల వరకు రోడ్డు మలుపులు యమపురిని తలపిస్తున్నాయన్నారు. గతంలో రోడ్డు మలుపులను సరి చేసినప్పటికీ ప్రమాదాలు ఆగటం లేవన్నారు.

కందవాడ మల్కాపూర్ మధ్య జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఏడు గురు మృతి చెందడంపై ప్రగాఢ సాను భూతి వ్యక్తం చేశారు. ఏళ్ళ తరబడి ప్రజా ప్రతినిధులు నిత్యం ఈ రోడ్డు గుండా ప్రయాణిస్తున్నా సమస్య పరిష్కారానికి కృషి చేయకపోవడం పై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. గతంలోనే రోడ్డు నిర్మాణం కోసం ప్రతిపాదించిన మేరకు ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. అర్ధరాత్రి దాటితే చెట్ల పొదలు తప్ప రోడ్డు మార్గం కనిపించని దుస్థితిలో రోడ్డు ఉందని వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకుడు, చేవెళ్ల ఎంపీటీసీ సభ్యుడు వసంతం, పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వెంకటరెడ్డి, సర్పంచ్ బండారు శైలజా అగిరెడ్డి, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు పాండురంగారెడ్డి, బిజెపి నాయకులు ఆంజనేయులు గౌడ్, ఏఐటియుసి రాష్ట్ర నాయకులు కే రామస్వామి, సిపిఐ మండల కార్యదర్శి సుధాకర్ గౌడ్ , చేవెళ్ల ఎం పిటిసి రాములు, ప్రజా సంఘాల నాయకులు బురాన్ ప్రభాకర్, నారాయణ దాసు, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి బేగరి రాజు, జంగనొల్ల మల్లేష్ మద్దెల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహేశ్వర్రెడ్డి, అత్తెల్లి రాఘవేందర్ రెడ్డి, ఇబ్రహీంపల్లి మాజీ సర్పంచ్ మల్లేష్ ,కేసారం రాజు గౌడ్, డాక్టర్ విజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## రైతు వ్యతిరేక బిల్లును ఉపసంహరించు కోవాలి

### కెవిపిఎస్, డివైఎఫ్ఐ, నాయకులు




**ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (ప్రజాపాలన):** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు రైతు వ్యతిరేక బిల్లులను ఉపసంహరించుకోవాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్ లు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీలో గత వారం రోజులుగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు వ్యతిరేక బిల్లులను వెంటనే ఉపసంహరించుకోవాలని పెద్ద ఎత్తున రైతులు ఆందోళన నిర్వహిస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం నియంతగా వ్యవహరించడం సిగ్గు చేటన్నారు. ప్రజలకు అన్నం పెట్టే రైతులపై లాఠీచార్జీలు చేయడం బాధాకరమన్నారు. రైతు వేదిక బిల్లు రైతులకు నష్టం జరిగేల ఉందన్నారు. రైతులకు విద్యుత్ సంస్కరణలు తీసుకు వచ్చి మోటార్లు బిగించాలని నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, మార్కెట్ వ్యవస్థను కార్పోరేట్ పెట్టుబడిదారులకు అప్పజెప్పాలని సంస్కరణ విధానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రైతులు చేపడుతున్న ఉద్యమంలో న్యాయం ఉందని, వారి సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం ముందుకు రావాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఆనంద్ రావు, శ్యామ్‌రావు ఉన్నారు.

## రోడ్డు విస్తరణ చేయాలంటూ..

### ఎంపీ , ఎమ్మెల్యేలను కలిసిన చేవెళ్ల టీఆర్ఎస్ నాయకులు



**చేవెళ్ల (ప్రజాపాలన) :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలంలోని మల్కాపూర్ గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మృతి చెందిన కారణంగా రోడ్డు విస్తరణ పనులు చేపట్టి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాలని చేవెళ్ల టీఆరెస్ నాయకులు చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి. ఎమ్మెల్యే కాలే యాదయ్య లను కలిసి విన్నవించారు. ఈ మేరకు టీఆరెస్ మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి పడాల ప్రభాకర్, పార్టీ సీనియర్ నాయకులు మాల్గారి రమణా రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ ప్రసాద్, దేవర కృష్ణారెడ్డి, మాణిక్యరెడ్డి, ప్రతాప్ రెడ్డి, నాయకులు రాములు, మద్దెల జంగయ్య, తదితరులు ఉన్నారు. వారు సానుకూలంగా స్పందించి రోడ్డు పనులు చేపట్టేందుకు సత్వరం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లుగా తెలిసింది.

## వ్యవసాయ రైతులకు వ్యతిరేక బిల్లును రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం .ప్రజా పాలన :** ములకలపల్లి మండలం. పరిధిలో గల ములకలపల్లి మెయిన్ సెంటర్ ప్రధాన రహదారి మీద . రైతాంగం వ్యవసాయ వ్యతిరేక బిల్లును రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను వామపక్షాలు ఆధ్వర్యంలో దగ్ధం చేయడం జరిగినది. వామపక్ష పార్టీలు మాట్లాడుతూ నూతనంగా చేపట్టిన కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రైతు వ్యతిరేక బిల్లును చట్టాలను రద్దు చేయాలని కోరుతూ రైతులను ఢిల్లీకి రాకుండా అడ్డుపడుతున్న బిజెపి ప్రభుత్వం రైతులపై చేస్తున్న దాడులను చాలా బాధాకరం విషయమని దేశానికి అన్నం పెట్టే రైతన్నలను కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తుందని అని వామపక్షాలు పార్టీలు మాట్లాడటం జరిగినది . ఈ కార్యక్రమంలో. సిపిఎం పార్టీ నాయకులు తానం, రవీందర్ వూకంటి రవి ,ముదిగొండ రాంబాబు, పార్టీ నాయకులు కల్లూరు, కిషోర్ పోతుగంటి లక్ష్మణ్ రామకృష్ణ ,కృష్ణ , జన సమితి పార్టీ నాయకులు షేక్ నబి సాహెబ్ తదితరులు పాల్గొన్నారు

## పోలీసుల దాడులులో ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**వలిగొండ ప్రజాపాలన :** మండల పరిధిలోని నాగారం గ్రామ పరిధిలో మూసి పరివాహక ప్రాంతం నుండి ఏలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న సమాచారం మేరకు పోలీసులు దాడులు నిర్వహించి ఇసుక తరలిస్తున్న బుంగ లక్ష్మయ్యకు చెందిన టీఎస్ 30 ఎఫ్ 6373 నంబర్ గల ట్రాక్టర్ పట్టుకొని పోలీస్ స్టేషన్లకు తరలించి కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై శివనాగ ప్రసాద్ తెలిపారు.

## వేగంగా పరిగెత్తాలంటే



వేగంగా పరిగెత్తడం ఫిట్‌నెస్ మీదే ఆధారపడి ఉండదు. ట్రెడ్‌మిల్ చేసేటప్పుడు మీరు వాడే షూలను బట్టి కూడా ఉంటుంది. ట్రెడ్‌మిల్ చేసేటప్పుడు బరువైన షూలకు బదులు తేలికపాటి షూలు వాడడం మంచిదంటున్నారు అధ్యయనకారులు. తేలికపాటి షూలతో అథ్లెట్లు వేగంగా పరిగెత్తగలరట. ఇటీవల కొలరాడో బౌల్డర్ యూనివర్సిటీ అధ్యయనకారులు చేసిన ఒక అధ్యయనంలో ఈ విషయం వెల్లడైంది. బరువైన షూలు వేసుకుని పరిగెత్తడం వల్ల తొందరగా అలసిపోతారట. వేగం కూడా తగ్గుతుందట. తేలికైన షూలతో పరిగెత్తేటప్పుడు కన్నా ఎక్కువ ఎనర్జీ పెట్టాల్సి ఉంటుంది. వేసుకున్న షూలు బరువుగా ఉన్నప్పుడు రన్నింగ్ టైమ్ నెమ్మదిస్తుంది. అధ్యయనకారులు 18 మంది రన్నర్లపై ఈ అధ్యయనం చేశారు. కొద్దిపాటి తేడాలతో ఉన్న మూడు షూ జతలు వారికి ఇచ్చి దానితో పరిగెత్తమన్నారు. ఒక షూ జతతో బానే పరిగెత్తారు. రెండవ షూ జత 100 గ్రాముల బరువు వుంది. మూడవ జత 300 గ్రాముల బరువు ఉంది. రన్నర్లందరూ ట్రెడ్‌మిల్ టెస్ట్‌లో పాల్గొన్నారు. మూడు రకాల షూలు వేసుకుని ట్రెడ్‌మిల్ తొక్కేటప్పుడు వారి ఆక్సిజన్ వినియోగం ఎంత ఉంది, కార్బన్‌డైఆక్సైడ్ ఉత్పత్తి ఎంత ఉందన్నది అధ్యయనకారులు పరిశీలించారు. ఇందులో షూల జత మారినప్పుడల్లా వాటి బరువును బట్టి ఎనర్జీ శాతం పెరుగుతూ రావడాన్ని శాస్త్రవేత్తలు గుర్తించారు. తర్వాత ఇండోర్ ట్రాక్ మీద 3,000 మీటర్ పరుగు ఒక్కొక్క రకం షూతో ఒక్కోవారం చొప్పున మూడు వారాలు పరిగెత్తారు. షూల బరువుకు అనుగుణంగా రన్నర్స్ పరుగు వేగం తగ్గింది. అందుకే అథెలెట్లూ షూల ఎంపికలో జాగ్రత్త సుమా.

## ఒళ్లు తగ్గించే 'పచ్చిమిరపకాయ' మాత్ర



పచ్చిమిరపకాయలు తింటే నోరు మండిపోతుందని వాటిని దూరం పెట్టేస్తున్నారా? కానీ ఈ కబురు వింటే ఫ్గాటెత్తే పచ్చిమిరపకాయల్ని ఇష్టంగా లాగించేస్తారు. వీటిలో శరీరపు మెటబాలిజంను ప్రేరేపించే కేప్సైసిన్ అనే ఓ పదార్థం ఉంది. దీంతో తయారైన సప్లిమెంట్స్ తీసుకుంటే శరీరంలో పేరుకుపోయిన కొవ్వు కూడా కరిగిపోతుందట. మన శరీరంలో తెలుపు, గోధుమరంగు రెండు రకాల కొవ్వులుంటాయి. తెలుపు రంగు కొవ్వు కణాల్లో శక్తి నిల్ల ఉంటే గోధుమ రంగు కొవ్వు కణాలు ఆ కొవ్వు కరిగేందుకు సహాయపడతాయి. కాబట్టి గోధుమ రంగు కొవ్వును అందించే పదార్థాలను ఎక్కువ తినటం వల్ల కూడా శరీరంలోని కొవ్వును కరిగించి బరువు తగ్గించుకోవచ్చు అంటున్నారు అమెరికాలోని వ్యోమింగ్ యూనివర్శిటీ పరిశోధకులు. పైగా తెలుపు, గోధుమ రంగు కొవ్వు కణాలు ఉష్ణోగ్రతలను బట్టి రూపాల్ని మార్పిడి కూడా చేసుకుంటాయట. అంటే క్యాప్సైసిన్ సప్లిమెంట్‌ను తీసుకుంటే శరీరంలో తెల్ల కొవ్వు కణాలు గోధుమ రంగు కొవ్వు కణాలుగా మారిపోయి, ఫలితంగా మెటబాలిక్ రేట్ పెరిగి ఎటువంటి వ్యాయామం చేయకుండానే బరువు తగ్గుతారని తేలింది.

## స్థూలకాయాన్ని తగ్గించే ఆహారమేంటి?



నా వయసు 18 సంవత్సరాలు. నా బరువు 82 కిలోలు. ఎత్తు అయిదు అడుగుల మూడు అంగుళాలు. స్థూలకాయం సమస్యతో బాధపడుతున్న నాకు స్థూలకాయం తగ్గించే ఆహారాన్ని సూచించగలరు.

స్థూలకాయాన్ని ఒకేసారి కాకుండా నెమ్మదిగా తగ్గించుకోవాలి. నెలకు రెండు కిలోల చొప్పున బరువును తగ్గించుకోవటం ఉత్తమం. మన ఆహారంలో వంద కేలరీలు తగ్గించుకుంటే అయిదు వారాల్లో ఒక పౌండు బరువు తగ్గవచ్చు. రోజుకు వెయ్యి కేలరీల ఆహారం తగ్గించుకోవచ్చు. సమతుల ఆహారంలో ధాన్యాలతోపాటు పప్పులు, పాలు లేదా పెరుగు, సరిపడా పండ్లు, కూరగాయలు ఉండేలా చూసుకోవాలి. మీరు తీసుకునే ఆహారంలో చికెన్, చేపలు, కోడిగుడ్లు, ఆయిల్, చక్కెరను నియంత్రించుకోవాలి. ప్రాసెస్డ్, ఫాస్ట్‌ఫుడ్ ఎప్పుడైనా తప్ప ఎక్కువగా తీసుకోరాదు. బిస్కెట్లు, కేక్‌లు, కుకీస్‌లు పూర్తిగా నివారించాలి. మీరు సాధారణంగా రెండు రసగుల్లాలు తినేటట్లయితే, ఒక రసాగుల్లాకే పరిమితం చేసుకోండి. పెద్ద పళ్లెంలో ఐస్‌క్రీం తినేటట్లయితే దాన్ని వదిలి చిన్న కప్‌కు మాత్రమే పరిమితం చేసుకోండి. లో కేలరీలున్న స్నాక్స్, పెరుగు, తాజా పండ్లు, తీపిగా లేని హోల్ గ్రెయిన్ బిస్కెట్లు, వేయించిన శనగలు, పన్నీరు మీ ఆరోగ్యాన్ని కాపాడతాయి. దీంతోపాటు కనీసం వారంలో అయిదురోజులు రోజుకు 45 నిమిషాల పాటు వ్యాయామం చేయడం తప్పనిసరి. ఇలా చేస్తే ఆరు వారాల్లో మీకు ఫలితం కనిపిస్తుంది.

కార్న్‌ఫ్లేక్స్, ఓట్స్, గోధుమలు కలిపి తింటే ఓట్స్ యొక్క ప్రభావం తగ్గిపోతుందా?

ఓట్స్‌ను ఇతర ఆహార పదార్థాలతో కలిపితే ఓట్స్ ప్రభావం తగ్గిపోతుంది. అయితే వారానికో రోజు వినూత్న రుచితో కూడిన ఆహారం తీసుకునేందుకు ఇలా ఓట్స్‌ను కార్న్‌ఫ్లేక్స్, గోధుమలతో కలిపి తీసుకోవచ్చు.

నా వయసు 33 సంవత్సరాలు. నేను శాకాహారిని. ఎత్తు అయిదు అడుగుల ఆరు అంగుళాలు. బరువు 58 కిలోలు. నాకు దయచేసి ఆరోగ్యకరమైన ఆహారాన్ని సూచించండి. నా వయసులో ఆహారానికి ప్రత్యామ్నాయాలు తీసుకోవచ్చా తెలుపగలరు?

మీకు మూడు పూటలా భోజనంతోపాటు రోజుకు రెండు సార్లు కొద్దిగా స్నాక్స్ తీసుకోవటం మేలు. అతిగా తినకండి. మెల్లగా తినటంతోపాటు కడుపు నిండుతుండగా ముందే తినడం ఆపండి. సమతుల ఆహారంలో తృణధాన్యాలు, పప్పులు, పాలు, పండ్లు, కూరగాయలు ఉండేలా చూసుకోండి. మాంసం, కోడిగుడ్లు, చక్కెర, సుగంధద్రవ్యాలు మితంగా ఉండేలా చూసుకోండి. ఎప్పుడైనా ప్రత్యేక సందర్భాల్లో తప్ప ప్రాసెస్డ్ ఫుడ్, ఫాస్ట్‌ఫుడ్ ఎక్కువగా తీసుకోకండి. మీ తినే పళ్లెంలో కార్బోహైడ్రేట్‌లు, ప్రోటీన్‌లు ఉండాలి. అంటే అన్నం, పప్పు లేదా పన్నీర్, రోటి, కూరగాయలు, తక్కువ కేలరీలున్న పెరుగు, హోల్ గ్రెయిన్ బిస్కెట్లు, వేయించిన శనగలు తీసుకోవచ్చు. జంక్ ఫ్యాటీ ఫుడ్‌ను నివారించండి. దీంతోపాటు వాకింగ్, జాగింగ్, సైక్లింగ్, స్విమ్మింగ్, బ్యాడ్మింటన్ ఆడటం లాంటి వ్యాయామాలు తప్పనిసరి. వీటిలో వాకింగ్ మంచి వ్యాయామం. దీంతోపాటు వారానికి రెండు లేదా మూడు రోజులు 20 నిమిషాల పాటు యోగా చేయడం మేలు. మీ వయసు వారికి న్యూట్రిషనల్ సప్లిమెంట్లు తీసుకోవటం మంచిది. అయితే వీటిని తీసుకునే ముందు మీ డాక్టర్‌ను సంప్రదించాలి.

# మధుమేహం ఉంటే.. అన్నం తినకూడదా?

చాలాకాలం నుంచి నేను అన్నం తినడం మానేశా. అన్నం బదులు రెండు రొట్టెలు తింటున్నా. బరువు తగ్గాను కానీ, షుగర్ నియంత్రణలో తేడా మాత్రం కనిపించలేదు. మధుమేహం (డయాబెటిస్) ఉన్నవారు అసలు అన్నం తినవచ్చా, లేదా? కొంతమంది మామూలు అన్నం వద్దు... బ్రౌన్ రైస్ తినవచ్చు అంటున్నారు. ఏది మంచిది? రైస్ తినడం వల్ల అసలు నష్టాలు ఏంటి?

మీ మొదటి ప్రశ్న: మీరు రైస్ బదులుగా రెండు రొట్టెలు తినడం వల్ల బరువు తగ్గడానికి కారణం ఆహారం మితం అవ్వడమే! అంతే మితంగా రైస్ తీసుకున్నా, బరువు తగ్గుతారు. ఇక్కడ ఇంకో విషయం గమనించాల్సింది ఏమిటంటే షుగర్ కంట్రోల్‌లో లేనప్పుడు కూడా కొంత వెయిట్ లాస్ వస్తుంది.

మీరు బరువు తగ్గినా, షుగర్ తగ్గకపోవడానికి కారణం ఆహారం ఒకటికాగా... తీసుకుంటున్న మందులు రెండోది. రోజువారీ ఒత్తిడి, ఇతర అనారోగ్యాలు మూడోది. ఈ మూడే ప్రధాన కారణాలు. వీటి బారి నుంచి బయటపడాలంటే, వీటి మధ్య సమతుల్యత పాటించాలి. మీరు తీసుకునే ఆహారం, ముఖ్యంగా మీకు ఇష్టమైనదై ఉండాలి. అందులో పీచు పదార్థం సమృద్ధిగా ఉండాలి. అంటే ప్రతిసారీ ఆహారం తీసుకుంటున్నప్పుడు కాయగూరలు, తొక్క తియ్యని గింజలు ఉండేలా ప్లాన్ చేసుకోవాలి. అప్పుడు మీకు షుగర్ కంట్రోల్‌లోకి వస్తుంది. ఆరోగ్యంగా ఉంటారు.

మీ రెండో ప్రశ్న: డయాబెటిస్ ఉన్నవారు నిరభ్యంతరంగా రైస్ తినవచ్చు. మనం భోజనం చేసేటప్పుడు కేవలం అన్నం మాత్రమే తినం. దానితో పాటు పప్పు, కూర, పెరుగు, పచ్చడి, రసం మొదలైనవి తింటాం. ఇన్ని రకాలు తినడానికి ఎక్కువ అన్నం అవసరం. దాంతో, ఎక్కువ భోజనం చేస్తారు. అందువల్ల షుగర్ పెరుగుతుంది. భోజనంలో నియంత్రణ పాటిస్తే, అన్ని రకాలూ తినవచ్చు. తిన్నా కూడా, షుగర్‌ను అదుపు చేయవచ్చు. ఏతావతా, మీరు మీ ఆరోగ్యానికి తగినంతే, మితంగా తినాలి.

మీ మూడో ప్రశ్న: బ్రౌన్ రైస్ (దంపుడు బియ్యం) తినవచ్చు. వైట్ రైస్ కూడా తినవచ్చు. బ్రౌన్ రైస్‌లో పీచు పదార్థం, బి విటమిన్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి చాలా మంచిది. అయితే దంపుడు బియ్యం అరగడానికి ఎక్కువ సమయం పడుతుంది. బ్రౌన్ రైస్ తినలేనివారు సమపాళ్ళలో బ్రౌన్ రైస్, వైట్ రైస్ కలిపి వండిన అన్నం తీసుకోవచ్చు. ఇది రుచిగానూ, ఎక్కువ తృప్తిగానూ ఉంటుంది.

మీ నాలుగో ప్రశ్న: అసలు రైస్ వల్ల వచ్చే నష్టాలు ఏమిటి? రైస్ వల్ల అన్నీ లాభాలే. నష్టాలు ఏమీ రావు. రైస్‌లో బి విటమిన్లు ఉంటాయి. సెరిటోనిన్, మెలటోనిన్ హార్మోన్లను రైస్ ఉత్తేజితం చేస్తుంది. దీని వల్ల తెలియని ఉత్సాహంతో ఉండడం, శరీరం రిపేర్ అవడం జరుగుతాయి. రైస్‌లో ఉండే టైరొసిన్ అనే అమినో యాసిడ్ వెళ్ళి అడ్రినలిన్ అనే స్ట్రెస్ హార్మోన్‌పై పనిచేసి, చురుకుదనం తెప్పిస్తుంది. మిత్యోనైన్ అమినో యాసిడ్ కాలేయ ఆరోగ్యానికి ఉపయోగపడుతుంది. అల్సర్లు ఉన్నవారికి రైస్ ఉపశమనం కలిగిస్తుంది. ఎటువంటి జబ్బు చేసినా సరే రైస్‌తో తయారు చేసిన జావ, లేదంటే రైస్ గంజి ఇస్తే శక్తిని పుంజుకొని, తిరిగి ఆరోగ్యవంతులవుతారు. అన్నం తగినంత తీసుకోవాలి... అదే ఆరోగ్యానికి మంచిది. ఉన్నమాట చెప్పాలంటే, మనం మానాల్సింది అన్నం కాదు! అతిగా తినడం, అతిగా స్వీట్స్ తినడం, కొవ్వు పదార్థాలు ఎక్కువున్న ఆహారం తీసుకోవడం, వ్యాయామం చెయ్యకపోవడం!



# పిక్కల్లో నొప్పి వస్తోందా

మార్నింగ్ వాకింగ్ వెళ్లే సమయంలో ఒక్కోసారి పిక్కలు పట్టేయవచ్చు. వేగంగా నడుస్తున్నంత సేపు నొప్పి ఇంకా పెరిగిపోవడం, ఆగిపోగానే ఉపశమనంగా అనిపించడం కొందరికి బాగా అనుభవమే. తరుచూ ఈ సమస్య ఎదురవుతున్నప్పుడు చాలా మంది వాకింగ్ మానేస్తారే తప్ప వైద్యుణ్ని మాత్రం సంప్రదించరు. ఇలా తరుచూ పిక్కల్లో నొప్పి రావడాన్ని వైద్య పరిభాషలో పెరిఫెరల్ ఆర్టీరియల్ డిసీజ్ (పీఏడి) అంటారు. ఈ వ్యాధి రావడానికి కాళ్లల్లో వాపు రావడం, రక్తనాళాల్లో ఏదైనా అడ్డంకు ఏర్పడటం లేదా రక్తనాళాలు బాగా బలహీనమై పోవడమో కారణం కావచ్చు. గుండెపోటు గురించిన అవగాహన ఎంతో మందికి ఉంది. కానీ, కాలిపోటు గురించిన అవగాహన మాత్రం లేదు. ఎండో వాస్కులర్ సర్జరీ విభాగపు అధిపతి డాక్టర్ డి. ఆర్ కామెర్కర్ ఈ విషయమై మాట్లాడుతూ " పీఏడి పేషంట్లు సాధారణంగా పిక్కలు, తుంటి నొప్పులకు గురవుతుంటారు. ఈ సమస్యను తొలుత ఆర్టీరియల్ కాల్కుడేషన్‌గా పిలుస్తారు. పిక్కల్లో నొప్పి చాలా ఎక్కువైనప్పుడు పాదాల్లో నిరంతరంగా మంట కూడా రావచ్చు. కాలివేళ్ల రంగు మారి ఒక దశలో గాంగ్రిన్ సమస్య కూడా తలెత్తవచ్చు. కొందరి కాలి భాగాలు పొడిబారిపోవడం, కాళ్ల మీదున్న వెంట్రుకలు రాలిపోవడం వంటి లక్షణాలు కూడా ఈ వ్యాధిలో కనిపిస్తాయి. చివరికి 500 మీటర్ల దూరం నడిచినా పిక్కల్లో, తుంటిలో, పిరుదు భాగాల్లో నొప్పి వస్తోందీ అంటే సమస్య తీవ్రంగా ఉందని గ్రహించి వెంటనే డాక్టర్‌ను సంప్రదించడం అవసరం" అన్నారు. పీఏడీ సమస్య మధుమేహం, అధిక రక్తపోటు, గుండె జబ్బులు ఉన్న వారిలోనే ఎక్కువగా కనిపిస్తుంది. అతిగా పొగ తాగే వారిలోనూ ఈ సమస్య ఎక్కువగానే కనిపిస్తుంది. ఈ సమస్యను తరుచూ పల్స్



ఎగ్జామినేషన్ చేయించడం ద్వారానే నియంత్రించడం సాధ్యమవుతుంది. దీనితో పాటు కలర్ డాప్లర్ పరీక్ష, అవసరమైనప్పుడు యాంజియోగ్రఫీ చే యాల్సి ఉంటుంది. అయితే, పీఏడి దుష్పరిణామాలకు గురికాకుండా ఉండడానికి మధుమేహాన్ని, అధికరక్తపోటును, కొలెస్టాల్ నిలువలను నియంత్రణలో ఉంచుకోవడం చాలా అవసరం. పొగతాగడం పూర్తిగా మానేయడం కూడా అంతే అవసరం.

# ఆడవాళ్ల ఫిట్‌నెస్ మంత్ర...



ఎక్కువమంది ఆడవాళ్లు తమ ఆరోగ్యాన్ని పట్టించుకోరు. ఇది మంచి పద్ధతి కాదు. ముఖ్యంగా ఆడవాళ్లు తమ శరీర ఫిట్‌నెస్ కోసం కింద పేర్కొన్న టిప్స్‌ను తప్పకుండా పాటించాలి. అవి... ఆరోగ్యకరమైన ఆహారాన్ని నిత్యం తీసుకోవాలి. తిండి విషయంలో సమయపాలన తప్పనిసరిగా పాటించాలి. అన్నం తినకుండా ఉండడం లేదా ఆలస్యంగా భోజనం చేయడం దీర్ఘకాలంలో శరీరానికి హాని చేస్తాయి. రకరకాల జబ్బులు, ఇన్‌ఫెక్షన్లకు గురి చేస్తాయి. ఐరన్, కాల్షియం, ఫోలిక్ యాసిడ్‌లను నిత్యం తీసుకోవాలి. ఇవి ఉండే పోషకపదార్థాలు డైట్‌లో తప్పనిసరిగా ఉండాలి. అవిసలు, గ్రీన్ టీ, గుడ్డు, పెరుగు, పాలు నిత్యం తీసుకోవాలి. అలాగే డ్రైఫ్రూట్స్, పళ్లు, కూరగాయలు బాగా తినాలి. సలాడ్లు, జ్యూసులు, స్మూదీలు మీల్స్‌లో ఉండేట్టు చూసుకోవాలి. నిత్యం వ్యాయామాలు చేయాలి. అలా చేయడం వల్ల మంచి ఫిట్‌నెసతో ఉంటారు. మీ వయసు కనిపించదు. వ్యాయామాలు చేయకుండా కుర్చీలో గంటల తరబడి కూర్చుని కంప్యూటర్ వర్కు చేయడం వల్ల రకరకాల జబ్బులు వచ్చే ప్రమాదం ఉంది. ఆఫీసులోనైనా సరే పని మ?ధ్యలో కాసేపు నడవడం, స్ట్రెచెస్ చేయడం, మెట్లు ఎక్కడం, దిగడం లాంటివి చేస్తుండాలి. ఈత, స్క్వాష్, యోగా. వాకింగ్ వంటివి చేయాలి. రోజూ జిమ్‌కు వెళ్లడం బోర్ కొడుతుంటే జుంబా, బెల్లీడాన్స్, పవర్‌యోగా వంటి వాటిని కూడా సరదాగా చేయొచ్చు. మీకంటూ కొంత సమయం తప్పనిసరిగా కేటాయించుకోవాలి. స్పాలో గడపొచ్చు. తరచూ స్పాకి వెళ్లడం వల్ల శరీరం, మెదడు చురుగ్గా తయారవుతాయి. శారీరకంగా రిలాక్స్ అవుతారు కూడా. స్పాకు వెళ్లడం అలవాటు లేకపోతే పుస్తకం చదువుకుంటూ గడపొచ్చు. ట్రెకింగ్‌కి వెళ్లొచ్చు. ఇలా మీకోసం మీరు కొంత సమయం కేటాయించుకోవడం వల్ల తిరిగి నిత్య జీవిత పనుల్లో ఉత్సాహంగా పాల్గొనగలరు. క్రమం తప్పకుండా హెల్త్ చెకప్స్ చేయించుకోవాలి. దీనివల్ల ఏదైనా జబ్బు ఉంటే ప్రాథమిక దశలోనే గుర్తించి నయం చేసుకోవడం సాధ్యమవుతుంది. సర్వికల్, బ్రెస్ట్‌కాన్సర్, బోన్ మినరల్ డెన్సిటీ, డయాబెటిస్ వంటివాటికి పరీక్షలు క్రమం తప్పకుండా చేయించుకోవాలి.

# సరదాకి.. సౌష్టవానికీ.. సైక్లింగ్

హెవ్వీ వెయిట్ ఎక్సర్‌సైజ్, లో- వెయిట్ అండ్ నో వెయిట్ ఎక్సర్ సైజ్ అంటూ వ్యాయామాలను మూడు విభాగాలుగా చూస్తారు. ఎక్కువ బరువులు ఎత్తుతూ చేసే హెవ్వీ వెయిట్ వ్యాయామాలు అథ్లెట్స్‌కే పరిమితం. శరీరం మీద అసలే బరువు పడకుండా చేసే వ్యాయామాల్లో ఏకైక స్థానం స్విమ్మింగ్ . అటూ ఇటూ కాకుండా శరీరం మీద అతి తక్కువ బరువు పడే లో వెయిట్ ఎక్సర్‌సైజులు అన్నింటికన్నా శ్రేష్టం. అలాంటి వాటిలో సైక్లింగ్‌కి ప్రథమ స్థానమే లభిస్తుంది. కండరాలు బలహీనపడటం మోకాళ్లనొప్పులకు (ఆర్థరైటిస్) సమస్యలకు ఒక ప్రధాన కారణం కాబట్టి ఆ సమస్య ఉన్నవారికి కండరాలను బలిష్టం చేయడం చాలా అవసరం. శరీరం ఉపరిభాగపు బరువంతా సైకిల్ సీట్ మీదే ఉండిపోవడం వల్ల కాళ్ల బరువు మాత్రమే కాలి కండరాల మీద, కీళ్ల మీద పడుతుంది. అలా మోకాలి కీళ్ల మీద ఏ మాత్రం ఒత్తిడి పడకుండా కండరాలను గట్టిపరిచే సైక్లింగ్ ఆర్థరైటిస్ బాధితులకు గొప్ప వరం. . కాళ్లకు గాయాలు అయినప్పుడు కూడా గాయం మీద దుష్ప్రభావం పడకుండా చేయగలిగేది ఈ వ్యాయామమే. అధిక బరువు, స్థూలకాయాన్ని తగ్గించడంలోనూ ఎంతగానో తోడ్పడుతుంది. అటు సరదగానూ ఇటు శరీర సౌష్టవాన్ని కాపాడటంలోనూ తోడ్పడే సైక్లింగ్ ఆధునికులకు ఎంతో క్షేమకరం. అలాంటి సైక్లింగ్‌ను ఎవరైనా వెంటనే ఎందుకు ప్రారంభించకూడదు!



## జాగింగ్‌తో లాభాలెన్నో



ప్రతి రోజూ ఉదయం కాసేపు జాగింగ్ చేయడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు నిపుణులు. ఉదయాన్నే ఒళ్లు చెమటలు పట్టేలా జాగింగ్ చేయగలిగితే ఆరోగ్యం బాగుంటుందంటున్నారు. అమ్మో... చలిలో పెందరాళే లేవడం మావల్ల కాదంటారా..! అయితే జాగింగ్ వల్ల కలిగే ప్రయోజనాలేమిటో తెలుసుకుంటే బద్ధకాన్ని వదిలేసి జాగింగ్ బాట పడతారు.

కొవ్వు కరిగించడంలో జిమ్‌లు, డాక్టర్లు చేయలేని పని జాగింగ్ చేయగలదు. ప్రతి ఉదయం మూడు కిలోమీటర్లు జాగింగ్ చేసి చూడండి.. ఎముకలు, కండరాలు ఫిట్‌గా తయారవుతాయి. మూడునెలలు రెగ్యులర్‌గా జాగింగ్ చేస్తూ, హెల్దీ డైట్ మెయింటేన్ చేస్తే బరువు తగ్గి ఆరోగ్యంగా కనిపిస్తారు. మానసిక ఒత్తిళ్లు సైతం దూరమవుతాయి.

జాగింగ్ కాకుండా మామూలుగా నడిచినా రక్తకణాలు చురుకుగా కదులుతాయి. దీంతో మెదడకు రక్తసరఫరా సాఫీగా సాగుతుంది. ఫలితం మీ బుర్ర పాదరసంలా పనిచేస్తుంది. రక్తసరఫరా మెరుగవడం వల్ల హైపర్ టెన్షన్, గుండెకు సంబంధించిన అనారోగ్యాలు దరి చేరవు.

జాగింగ్ వల్ల కలిగే ముఖ్య ప్రయోజనం మంచి నిద్ర. ఉదయం చేసే ఈ చిన్నపాటి వ్యాయామం రాత్రుళ్లు మిమ్మల్ని ప్రశాతంగా నిద్రపోయేలా చేస్తుంది. రోజంతా మెదడు ఆరోగ్యకరంగా పనిచేయడం మూలాన రాత్రివేళలో కునుకు ఇట్టే వచ్చేస్తుందట. పైగా.. ఉదయాన్నే ఆటోమెటిగ్గా నిద్ర లేచేందుకు మనసు సన్నద్ధం అవుతుందట కూడా.

డయాబెటిస్ ఉన్నవాళ్లలో షుగర్ లెవల్స్‌ను కంట్రోల్ చేయడానికి జాగింగ్‌ను మించిన ఔషదం లేదు. యువత జాగింగ్‌ను నిత్యకృత్యంగా మలుచుకుంటే డయాబెటిస్ వచ్చే అవకాశాలు నూటికి 90 శాతం తగ్గిపోతాయని పరిశోధకులు చెబుతున్నారు.

## ఒబెసిటీని అడ్డుకునే డైటరీ సప్లిమెంట్!

మిర్చి రుచి కోసమే కాదు. బరువు తగ్గడానికి కూడా ఉపయోగపడుతుంది. మిరప గింజలలో ఉండే 'క్యాప్సైసిన్' అనే పదార్థాన్ని డైట్ బేస్డ్ సప్లిమెంట్‌గా తీసుకోవడం ద్వారా స్థూలకాయంను నివారించవచ్చని పరిశోధకులు కనుగొన్నారు. అమెరికాలోని యోమింగ్ యూనివర్సిటీ పరిశోధకులు స్థూలకాయంను అడ్డుకోవడం కోసం ఒక కొత్త పద్ధతిని అభివృద్ధిపరిచారు. ఇందుకోసం క్యాప్సైసిన్‌ను ఎంచుకున్నారు. ఈ విధానంలో క్యాలరీలను తక్కువ తీసుకునే అవసరం లేకుండానే మెటబాలిజంను స్టిమ్యులేట్ చేయడం ద్వారా బరువు పెరగకుండా చూడవచ్చని కనుగొన్నారు. క్యాప్సైసిన్ థర్మోజెనెసిసను స్టిమ్యులేట్ చేస్తుంది. అంతేకాకుండా వైట్, బ్రౌన్ ఫ్యాట్ సెల్స్‌లో ఉండే రెసిప్టార్స్‌ను యాక్టివేట్ చేయడం ద్వారా ఎనర్జీ బర్నింగ్‌కు దోహదపడుతుంది. ఇది స్థూలకాయం రాకుండా చూడటంతోపాటు టైప్ 2 డయాబెటిస్, అధిక రక్తపోటు, గుండె జబ్బులు వంటి ఇతర సమస్యలు రాకుండా కాపాడుతుంది. సాధారణంగా శరీరంలో వైట్ ఫ్యాట్ సెల్స్ ఎనర్జీ స్టోర్ చేస్తాయి. బ్రౌన్ సెల్స్ థర్మోజెనిక్ మెషినరీగా ఉపయోగపడతాయి. అంటే నిలువ ఉన్న ఫ్యాట్‌ను బర్న్ చేసే పనిని నిర్వర్తిస్తాయి. క్యాలరీలు అధికంగా లభించే ఆహారం తీసుకోవడం, శారీరక శ్రమ లేకపోవడం వల్ల మెటబాలిజంలో అసమతుల్యత ఏర్పడుతుంది. ఇది స్థూలకాయంకు దారితీస్తుంది. ప్రస్తుతం పరిశోధకులు ఈ విధానంలో న్యాచురల్ డైటరీ సప్లిమెంట్లు తయారుచేసే పనిలో పడ్డారు. ఇవి అందుబాటులోకి వస్తే ఒబెసిటీకి సులభంగా చెక్ పెట్టవచ్చునడంలో సందేహం లేదంటున్నారు పరిశోధకులు. స్థూలకాయులకు ఇది శుభవార్తే కదూ.



# సినిమా స్పాట్

## సూపర్ స్టార్‌తో పవర్ స్టార్..?



టాలీవుడ్ స్టార్ హీరోలైన సూపర్ స్టార్ మహేష్ బాబు - పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ల క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కెరీర్ స్టార్టింగ్ నుండి ఒకే పంథాలో ముందుకు సాగుతూ వస్తున్నారు. మొదట్లో ఇద్దరు కూడా సినిమా ఫంక్షన్లకి దూరంగా ఉంటూ.. వారి పనులు వాళ్ళు చూసుకుంటూ రిజర్వ్‌డ్ గా ఉండేవారు. ఆ తర్వాత రోజుల్లో ఇద్దరూ తమ పంథా మార్చుకున్నారు. ఫ్యాన్స్ మధ్య గొడవలు ఉంటాయి కానీ పవన్ - మహేష్ మాత్రం ఒకరిపట్ల ఒకరు ఆప్యాయత చూపిస్తూ ఉంటారు. గతంలో మహేష్ నటించిన 'అర్జున్' సినిమా పైరసీకి సంభందించి పవన్ కళ్యాణ్ మహేష్ బాబుకి సపోర్ట్ గా నిలిచాడు. అలానే తర్వాత పవన్ నటించిన 'జల్సా' కి మహేష్ వాయిస్ ఓవర్ ఇచ్చి అనుబంధాన్ని చాటుకున్నాడు. ఈ క్రమంలో వీరి కలయికలో ఓ సినిమా వస్తే బాగుంటుందని ప్రతీ సినీ అభిమాని కోరుకుంటాడు. ఈ నేపథ్యంలో పవన్ కళ్యాణ్ - మహేష్ బాబు ఇద్దరూ ఒకే స్క్రీన్ పై కనిపించబోతున్నారని వార్తలు వస్తున్నాయి. ఈ మధ్య తెలుగు సినీ ఇండస్ట్రీలో మల్టీస్టారర్ చిత్రాలు ఊపందుకున్నాయి. చిన్న హీరోలే కాకుండా స్టార్ హీరోలు సైతం కలిసి నటించడానికి ముందుకు వస్తున్నారు. ఈ మధ్య రూపొందించిన మల్టీస్టారర్స్ లో చాలా వరకు సూపర్ హిట్ అయినవే. ఈ క్రమంలోనే ఇప్పుడు మహేష్ - పవన్ క్రేజీ కాంబినేషన్ సెట్ అవబోతోందని న్యూస్ వస్తోంది. మహేష్ బాబు తాజా చిత్రం 'సర్కారు వారి పాట'లో పవన్ కళ్యాణ్ కూడా కనిపించనున్నాడట. బ్యాంక్ స్కాముల నేపథ్యంలో బ్యాంకుల నుంచి అప్పులు తీసుకుని విదేశాలకు పారిపోతోన్న వారిని టార్గెట్ చేస్తూ ఈ చిత్రం రూపొందనుంది. ఇందులో అత్యంత ముఖ్యమైన పాత్రలో పవన్ కళ్యాణ్ నటించబోతున్నాడని రూమర్స్ వస్తున్నాయి. నిడివి తక్కువ అయినప్పటికీ కథలో కీలకమైన రోల్‌లో పవన్ అయితేనే బాగుంటుందని డైరెక్టర్ పరాశురామ్ భావిస్తున్నాడట. ఇందులో నిజమెంతనేది తెలియనప్పటికీ ఈ రూమర్ నిజమైతే మాత్రం అభిమానులకు పండుగే అని చెప్పవచ్చు.

## ప్రభాస్ - ప్రశాంత్ 'సలార్'పై కన్నడిగుల నెగిటివ్ కామెంట్స్..!




యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ - దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్ లో "సలార్" అనే పాన్ ఇండియా మూవీని అధికారికంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. 'కేజీఎఫ్' చిత్రాన్ని నిర్మించిన హెూంబలే ఫిలింస్ నిర్మాణ సంస్థ ఈ భారీ యాక్షన్ ఎంటర్టైనర్ ని నిర్మించనుంది. 'సలార్' చిత్రానికి సంబంధించిన అనౌన్స్ మెంట్ పోస్టర్ ప్రభాస్ మెషిన్ గన్ మీద చేయి పెట్టి మోస్ట్ వైలెంట్ లుక్ లో కనిపిస్తున్నాడు. ఇది ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఇంతకముందు వచ్చిన 'ఉగ్రమ్' చిత్రానికి రీమేక్ అని వార్తలు వస్తున్నాయి. ఈ చిత్రాన్ని 2021 జనవరిలో సెట్స్ పైకి తీసుకెళ్లనున్నారు. 'కేజీఎఫ్' దర్శకుడితో పాన్ ఇండియా సూపర్ స్టార్ ప్రభాస్ సినిమా అనౌన్స్ చేయడం పట్ల డార్లింగ్ ఫ్యాన్స్ మరియు టాలీవుడ్ సినీ అభిమానులు ఫుల్ ఖుషీ గా ఉన్నారు. కానీ కన్నడ సినీ అభిమానులు ప్రభాస్ - ప్రశాంత్ నీల్ కలిసి చేస్తున్న 'సలార్' పై వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. 'కేజీఎఫ్' దర్శకుడు కన్నడ పరిశ్రమకు చెందిన హీరోలతో కాకుండా బయట ఇండస్ట్రీ హీరోతో మూవీ చేయడం అక్కడి వారికి నచ్చడం లేదని తెలుస్తోంది. 'కేజీఎఫ్' దర్శక నిర్మాతలు శాండిల్ వుడ్ అభివృద్ధికి కాకుండా పక్క ఇండస్ట్రీల కోసం వర్క్ చేస్తున్నారని సోషల్ మీడియా వేదికగా కామెంట్స్ చేస్తున్నారు. దీని కారణంగా ఒకప్పుడు ప్రశాంత్ నీల్ ని పొగిడిన నోళ్లే ఇప్పుడు విమర్శిస్తున్నాయి. దేశవ్యాప్తంగా క్రేజ్ తెచ్చుకున్న రాజమౌళి - శంకర్ లాంటి పాన్ ఇండియా దర్శకులు తమ హీరోలతో సినిమాలు తీస్తూ వారి ఇండస్ట్రీలకి పేరు తెస్తున్నారని.. కానీ ప్రశాంత్ నీల్ మాత్రం పక్క ఇండస్ట్రీలో పేరు కోసం ప్రాకులాడుతున్నాడని సోషల్ మీడియాలో విమర్శలు చేస్తున్నారు. మరికొందరు మాత్రం కన్నడ దర్శకుడి కోసం పక్క ఇండస్ట్రీ హీరోలు ఆరాటపడటం శాండిల్ వుడ్ కే గర్వకారణం అని.. కన్నడ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ పాన్ ఇండియా లెవల్లో సినిమాలు తీస్తూ ఇండస్ట్రీ పేరుని దేశవ్యాప్తంగా తీసుకెళ్తున్నాడని కామెంట్స్ చేస్తున్నారు.

## ఆచార్య షూటింగ్‌కి గ్యాప్ ఇచ్చి డాటర్ పెళ్లికి..!



మెగాస్టార్ చిరంజీవి గత నెలలో ఆచార్య సెట్స్ లో చేరాల్సి ఉంది. కానీ ఇంతలోనే కోవిడ్ 19 టెస్ట్ లో పాజిటివ్ రావడంతో ఆయన స్వీయనిర్భంధంలోకి వెళ్లారు. ఆ క్రమంలోనే ముందే అనుకున్న షెడ్యూల్స్ డిస్టర్బ్‌అయ్యాయి. చిరుకి ఇలా జరగడం మంచి సంకేతం కాదని భావించిన చిత్రబృందం షెడ్యూల్ కి మరో తేదీని ఫిక్స్ చేసుకుంది. తాజా సమాచారం ప్రకారం... ఈసారి మరింత పకడ్బందీగా చాలా జాగ్రత్తలు తీసుకున్న చిరు హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ సమీపంలో ఈ రోజు సెట్స్ కి వచ్చారని తెలుస్తోంది. ఇప్పటికే చిత్రీకరణ ప్రారంభిం చారు. అతనిపై ఒక ప్రత్యేక పోరాట సన్నివేశం చిత్రీకరిస్తున్నారట. చిరంజీవి ఈ వారం అంతా షూటింగ్ లో పాల్గొంటారు. మరోవైపు డిసెంబర్ 9న మెగా ప్రిన్సెస్ నిహారిక వివాహం రాజస్థాన్ ఉదయ్ పూర్ లో జరగనుంది. ఈ వివాహం కోసం చిరు ఉదయపూర్ వెళ్తారు. అది పూర్తయ్యాక.. కొరటాలల శివ దర్శకత్వం వహిస్తున్న ఆచార్య కోసం నాన్ స్టాప్ షూట్ చేస్తారని సమాచారం.

## అలా నవ్వి గుండెల్లో బౌన్సర్ విసిరింది



బుల్లితెర హాట్ యాంకర్ అనసూయ గురించి పరిచయం అవసరం లేదు. నవతరం యంకర్లలో అనసూయకు ఉన్నంత ఫాలోయింగ్ వేరొక యాంకర్ కి లేనే లేదు. ఎందరో యాంకర్లు ఉన్నా బుల్లితెరకు గ్లామర్ పరంగా హైడోస్ అద్దిన బ్యూటీగా అనసూయను యువతరం ఆరాధిస్తుంది. కేవలం గ్లామర్ ఎలిమెంటే కాదు.. ప్రతిభకు ప్రతిభ.. ధృఢమైన వ్యక్తిత్వం తనకు ప్రధాన ఆకర్షణ. బుల్లితెర యాంకర్ గా నటిగా కెరీర్ పరంగా పెద్ద స్థాయి అందుకున్న తెలుగమ్మాయిగా తనకంటూ ఓ స్థాయి ఉందిప్పుడు. ఇటీవల రంగస్థలం రంగమ్మత్తగా పాపులర య్యాక వెండితెర అవకాశాల పరంగానూ వెనుదిరిగి చూసిందే లేదు. సినిమాల్లో నటించడం అవార్డులు గెలుచుకోవడం ద్వారా తన ఉనికిని పెద్ద స్థాయిలో ఎలివేట్ చేసుకుంది. ఇదంతా ఒకెత్తు అనుకుంటే ఇటీవల సోషల్ మీడియా క్వీన్‌గానూ అనసూయ చెలరేగుతోంది. రెగ్యులర్ ఫోటోషూట్లతో ఈ అమ్మడు హాట్ టాపిక్‌గా మారు తోంది. ఫ్యాషనిస్టాగా తన రేంజే వేరుగా ఉంది. ఆక్వా బ్లూ షేడ్ గౌను పర్పుల్ కలర్ టాప్‌తో బాపు బొమ్మనే తలపిస్తోంది. అందమైన చిరునవ్వుతో కుర్రాళ్లకు బౌన్సర్ వేసింది మరి అంటూ వేడిగా కామెం ట్లు వినిపిస్తున్నాయి.

## ఫేడ్ ఆఫ్ దశలో దూసుకుపోతున్న సీనియర్ బ్యూటీ..!



'శ్రీ' సినిమాతో హీరోయిన్ గా టాలీవుడ్‌లో అడుగుపెట్టిన మిల్కీ బ్యూటీ తమన్నా.. తక్కువ కాలం లోనే స్టార్ స్టేటస్ అందుకుంది. ఒక వైపు సీనియర్ హీరోలతో నటిస్తూనే మరోవైపు కుర్ర హీరోల సరసన మెరుస్తోంది. నవతరం హీరోయిన్లకు పోటీనిస్తూ ఇప్పటికీ వరుస అవకాశాలతో దూసుకుపో తోంది. ఇప్పటికే గోపిచంద్ హీరోగా నటిస్తున్న 'సీటీమార్' సినిమా షూటింగ్ పూర్తి చేసింది. అలానే తమన్నా ప్రధాన పాత్రలో నటించిన 'నవంబర్ స్టోరీ' విడుదలకు సిద్ధమైంది. మిల్కీ బ్యూటీ డిజిటల్ డెబ్యూ అయిన 'నవంబర్ స్టోరీ' డిస్నీహాట్ స్టార్ ఓటీటీ ఫ్లాట్ ఫార్మ్ లో స్ట్రీమింగ్ కానుంది. ఇవి కాకుండా తమన్నా చేతిలో మరో నాలుగైదు ఆఫర్స్ ఉన్నాయని తెలుస్తోంది. టాలెంటెడ్ హీరో సత్యదేవ్ నటించనున్న 'గుర్తుందా శీతాకాలం' అనే రొమాంటిక్ మ్యూజికల్ ఎంటర్టైనర్ లో తమన్నా నటిస్తోంది. ఇది కన్నడలో సూపర్ హిట్ అయిన 'లవ్ మాక్ టైల్' సినిమాకి తెలుగు రీమేక్ గా తెరకె క్కుతోంది. దీని కోసం మిల్కీబ్యూటీ సుమారు 2 కోట్ల వరకు తీసుకుం టోందని టాక్. అలానే 'ఆహా' యాప్ కోసం '11త్ అవర్' అనే వెబ్ సిరీస్ చేస్తోంది. ప్రవీణ్ సత్తారు దర్శకత్వం లో వస్తున్న ఈ సిరీస్ కోసం ఈ ముద్దుగుమ్మకు కోటి 80 లక్షలు ఇస్తున్నారట. దీంతో పాటు యూత్ స్టార్ నితిన్ హీరోగా నటిస్తున్న 'అంధాదున్' తెలుగు రీమేక్ లో కూడా నటించనుంది. హిందీలో టబు పోషించిన రోల్ లో తమన్నా కనిపించనుంది. తమన్నా ది హీరోయిన్ రోల్ కాకపోయిన ప్పటికీ సినిమాలో చాలా కీలకమై నది కావడంతో కోటిన్నర పైనే డిమాండ్ చేస్తోందట. అలానే 'ఎఫ్2' సీక్వెల్ 'ఎఫ్3' లో కూడా నటించనుంది. ఏదేమైనా ఫేడ్ ఆఫ్ దశలో కూడా మిల్కీ బ్యూటీ ఎక్కడా తగ్గకుండా దూసుకుపోతోంది.

## ఆ వ్యాంప్ తనని నాశనం చేసిందని వాపోయిన నటి



సంచలన దర్శకుడిగా తేజకు మంచి పేరున్న విషయం తెలిసిందే. అంతే స్థాయిలో వివాదాస్పద దర్శకుడిగా కూడా పేరుంది. తను రూపొందించే చిత్రాల్లో ఎవరు నటించినా వారిని కొట్టడం.. తనకు కావాల్సిన అవుట్ పుట్ రాబట్టుకునే క్రమంలో నటీనటులని కొట్టడం.. ఏకంగా హీరోలని సైతం కొట్టిన చరిత్ర తేజకు వుంది. ఇలాంటి తేజ ఓ స్టార్ హీరోయిన్ కెరీర్నే మార్చివేశాడట. చాలా రోజుల తరువాత సదరు స్టార్ హీరోయిన్ ఈ విషయాన్ని బయటపెట్టి షాకిచ్చింది. ఆ హీరోయిన్ మరెవరో కాదు అందాల రాశి. 90లో క్రేజీ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగిన రాశి అప్పట్లో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచింది. తమిళంలో నక్షత్రగా ఆకట్టుకున్న రాశి తెలుగు- తమిళ- కన్నడ మలయాళ భాషల్లో క్రేజీ స్టార్లతో కలిసి నటించింది. కన్నడలో దివంగత నటుడు విష్ణువర్ధన్.. మలయాళంలో మెగాస్టార్ మమ్ముట్టితో కలిసి నటించి అదరగొట్టింది. రాశి కెరీర్ మాంచి స్పీడులో వుండగానే ఆమెని వ్యాంప్గా మార్చి ఆమె కెరీర్ ని తేజ నాశనం చేశాడని సంచలన వ్యాఖ్యలు చేసింది రాశి. తాజాగా ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విషయాల్ని వెల్లడించి షాకిచ్చింది. మహేష్తో తేజ రూపొందించిన చిత్రం నిజం ఈ మూవీలో రాశి హీరో గోపీచంద్ పక్కన వ్యాంప్ తరహా పాత్రలో నటించిన విషయం తెలిసిందే. అయితే ముందు కథ మరోలా చెప్పి తనని ఒప్పించిన తేజ సెట్ లోకి వెళ్లేసరికి మార్చేశారని రాశి అసలు విషయం బయటపెట్టింది. ముందు మహేష్ బాబు హీరో.. గోపీచంద్ నువ్వు లవర్స్.. మధ్యలో విలన్ వస్తాడు.. అని కథ చెప్పి ఆ తరువాత తన పాత్ర స్వరూపాన్నే మార్చేశాడట. ఈ విషయం సెట్ లోకి వెళ్లాక తనకు తెలిసిందని విషయం తెలిసిన వెంటనే సినిమా నుంచి తప్పుకుంటానని మేనేజర్ కి చెబితే ఇండ్రీలో పరువుపోతుందని ఈసారికి ఇలా కానిచ్చేయండని చెప్పడంతో తాను సరే అనాల్సి వచ్చిందని రాశి చెప్పుకొచ్చింది.

## సమ్మర్‌కు ఫిక్స్ అయిన సూపర్ స్టార్



కరోనా కారణంగా ఎన్నో సినిమాలు వాయిదా పడ్డాయి. ఈ ఏడాదిలో విడుదల అవుతాయనుకున్న సినిమాలు అన్ని కూడా వచ్చే ఏడాదికి షిఫ్ట్ అయ్యాయి. తమిళనాట అత్యధిక ఫాలోయింగ్ ఉన్న హీరోల్లో అజిత్ ఒకరు అనడంలో సందేహం లేదు. ఆయన నటిస్తున్న 'వాలిమై' సినిమా కోసం ఆయన అభిమానులు కళ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తున్నారు. ప్రముఖ దర్శకుడు వినోద్ దర్శకత్వంలో ఈ సినిమాను బోనీ కపూర్ నిర్మిస్తున్నాడు. ఈ ఏడాదిలోనే విడుదల అవ్వాల్సి ఉన్నా కూడా కరోనా కారణంగా వాయిదా పడింది. ఇటీవలే షూటింగ్ ను రామోజీ ఫిల్మ్ సిటీలో ప్రారంభించారు. జనవరి చివరి వరకు షూటింగ్ ను పూర్తి చేయబోతున్నట్లుగా యూనిట్ సభ్యులు పేర్కొన్నారు. సినీ వర్గాల నుండి అందుతున్న సమాచారం ప్రకారం అజిత్ 'వాలిమై' సినిమాను వచ్చే ఏడాది సమ్మర్ కానుకగా విడుదల చేయబోతున్నట్లుగా తెలుస్తోంది. తమిళంతో పాటు తెలుగులో కూడా ఒకే సమయంలో డబ్బింగ్ చేసి విడుదల చేసే విషయమై ఆలోచిస్తున్నారు. భారీ అంచనాలున్న ఈ సినిమా వంద కోట్లు వసూళ్లు చేస్తుందని అభిమానులు షూటింగ్ ప్రారంభం అయిన సమయంలో ఆశించారు. అయితే కరోనా పరిస్థితులతో 50 శాతం ఆక్యుపెన్సీతో సినిమా ఎంత వసూళ్లు చేస్తుంది అనేది చూడాలి. ఇక ఈ సినిమాలో బాలీవుడ్ ముద్దుగుమ్మ హుమా కురేషి నటిస్తుండగా టాలీవుడ్ యంగ్ హీరో కార్తికేయ విలన్ గా కనిపించబోతున్నట్లుగా తెలుస్తోంది.

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989